తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460



ఎడిటర్ : గద్దం నారరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక


# తరంగాలు


Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
మంగళవారం
4 ఫిబ్రవరి 2025
సంపుటి : 225
సంచిక : 2
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




## నేటినుంచి రాష్ట్రంలో ఇంటర్ ప్రాక్టికల్స్

- ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 తొలి సెషన్
- మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 వరకు మలివిడత
- భారీగా ఏర్పాట్లు చేసిన ఇంటర్ బోర్డు

హైదరాబాద్,
రాష్ట్రవ్యాప్తంగా మంగళవారం నుంచి ఇంటర్మీడియేట్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ నెల 22 వరకు ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నారు. -మిగతా 2 లో




## బీసీ కులగణనపై ప్రభుత్వం కాకి లెక్కలు

- తెలంగాణలో 50 నుంచి 52 శాతం బిసిల సంఖ్య
- బిసి గణన నివేదికపై అనుమానాలు
- స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్లపై బిల్లు
- ఎమ్మెల్సీ కవిత డిమాండ్

కరీంనగర్,
బిసి కులగణనపై కాంగ్రెస్ ప్రభుత్వం కాకి లెక్కలు చెప్పిందని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. కులగణన నివేదికపై సోమవారం కరీంనగర్ లో ఆమె మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల చేసిన సమగ్ర కులగణనతో కోటి -మిగతా 2 లో







మోడీ మేకిన్ ఇండియా అట్టర్ ప్లాప్

## తెలంగాణలో కులగణన చేసి చూపాం..

### దేశ వ్యాప్తంగా చేపట్టాల్సిన అవసరం ఉంది

- నిరుద్యోగ సమస్యపై చిత్తశుద్ధి లేని ప్రభుత్వం
- అమెరికా అధ్యక్షుడి ప్రమాణ స్వీకారం అందని మోడీ
- రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానంలో రాహుల్
- రాహుల్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి కిరణ్ రిజిజు

న్యూఢిల్లీ,తరంగాలు
తెలంగాణలో కులగణన పూర్తి చేశాం.. ఈ కులగణనలో ఆశ్చర్యకరమైన విషయాలు బయటపడ్డాయి.. అంటూ లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానంపై చర్చలో భాగంగా రాహుల్‌గాంధీ కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. దేశంలో 90 శాతం జనాభా -మిగతా 2 లో



## ట్రంప్ బెదరింపులతో కరెన్సీల్లో ఒడిదుడకులు

- భారత్ రూపాయి మరింతగా పతనం
- డాలర్‌తో పోలిస్తే 87.29కి చేరిక

న్యూఢిల్లీ,
రూపాయి విలువ మరింత దిగజారింది. రూపాయి డాలర్‌తో పోలిస్తే 87.29కి పతనమైంది. ఈ క్రమంలో అత్యంత కనిష్ట స్థాయికి చేరుకుంది. అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల పలుదేశాలపై సుంకాల విధింపు నిర్ణయాల కారణంగా కీలక పరిణామాలు చోటుచేసు కుంటున్నాయి. ఈ క్రమంలోనే ప్రపంచవ్యాప్తంగా వాణిజ్య యుద్ధం ఆందోళనలు మొదలయ్యాయి. ఈ క్రమంలోనే భారత -మిగతా 2 లో



## బీజేపీ జిల్లాల అధ్యక్షుల నియామకం

- ఏడుగురు రెడ్డీలకు చాన్స్
- 15 మంది బీసీలకు అవకాశం
- వైశ్యులు ఇద్దరు, కమ్మ ఒకరు
- ఎస్సీలు ఇద్దరు, ఎస్టీలు నిల్
- ఒకే ఒక్క మహిళకు దక్కిన చాన్స్

హైదరాబాద్,
బీజేపీ రాష్ట్ర అధ్యక్ష ఎన్నికకు వేగంగా అడుగులు పడుతున్నాయి. ఇందులో భాగంగా 27 జిల్లాల అధ్యక్షుల ఎంపిక పూర్తయింది. మిగతా ఆరు జిల్లాల అధ్యక్షుల ఎన్నిక -మిగతా 2 లో

## నేడు అసెంబ్లీ ప్రత్యేక సమావేశం

- ఎస్సీవర్గీకరణ, బీసి రిజర్వేషన్లపై చర్చ
- ఉదయం కేబినేట్ భేటీలో బిసి నివేదికకు ఆమోదం
- అసెంబ్లీకి కేసీఆర్ రావాలన్న మంత్రి పొన్నం



హైదరాబాద్,తరంగాలు
ఎస్సీ వర్గీకరణ, బిసి కులగణపై మంగళవారం జరిగే అసెంబ్లీ ప్రత్యేక సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నారు. ఇందుకోసం మంగళవారం అసెంబ్లీ ఒకరోజు సమావేశం కాబోతున్నది. సుప్రీం తీర్పునకు ం -మిగతా 2 లో



## ప్రతిపక్షాల అడ్డంకులను ఎదుర్కొంటాం

### కులగణనలో పాల్గొనని వాళ్లు మళ్లీ వివరాలివ్వొచ్చు

- అన్ని వర్గాలకు ఫలాలు అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యం
- తప్పుడు వార్తల వ్యాప్తి చేయడం బలహీన వర్గాలపై దాడే
- వివరాలకు వచ్చిన అధికారులుపై కుక్కలను వదిలారు
- బీసీ రిజర్వేషన్లపై ప్రతి పార్టీ తమ వైఖరి స్పష్టంచేయాలి
- బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్,
రాష్ట్రంలో 96శాతం సామాజిక, ఆర్థిక, కులగణన సర్వే చేశామని, సర్వేలో పాల్గొనని వాళ్లు మళ్లీ వివరాలు ఇవ్వొచ్చని బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. గాంధీభవన్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అన్ని వర్గాలకు ఫలాలు అందాలనే ఉన్నత లక్ష్యంతోనే కులగణన సర్వే చేశామని -మిగతా 2 లో

## ఉప ఎన్నికలకు సిద్ధం కండి

- సుప్రీం గత తీర్పులే ఇందుకు నిదర్శనం
- పార్టీ నేతలకు ఎక్స్ వేదికగా కేటీఆర్ పిలుపు
- కేటీఆర్ పిటిషన్‌ను 10 వతేదీకి వాయిదా వేసిన సుప్రీం

పార్టీ మారిన ఎమ్మెల్యేలపై వేటు తప్పదు



హైదరాబాద్,తరంగాలు
బీఆర్ఎస్ శ్రేణులు, కార్యకర్తలు ఉప ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈరోజు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పులు చూస్తుంటే పార్టీ మారిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పైనా వేటు పడుతుందన్నారు. అలాగే, ఫిరాయింపు దారులను కాంగ్రెస్ పార్టీ కాపాడడం అసాధ్యమన్నారు. తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యే వ్యవహారంలో కేటీఆర్ వేసిన పిటిషన్ విచారణ సోమవారం నాటికి వాయిదా పడింది. గతంలో ఇదే వ్యవహారంపై దాఖలైన పిటిషన్‌లతో కలిపి విచారిస్తామని జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ వినోద్ చంద్రన్‌లతో కూడిన -మిగతా 2 లో

తరంగాలు జాతీయ దిన పత్రిక Tharangalu Daily News Paper RNI TELTEL/2022/83463

# బీసీ కులగణనపై ప్రభుత్వం కాకి లెక్కలు

(మొదటి తరువాయి)

15 లక్షల ఇళ్లు, జనాభా 3. 70 కోట్లు అని తేల్చిందని , అయితే దీనిపై అనేక అనుమానాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఏ లెక్కన చూసినా తెలంగాణలో 50 నుంచి 52 శాతం బిసిలు ఉన్నట్లు తెలుస్తుందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం 46.2శాతం ఉన్నట్లు తేల్చారని ఆరోపణలు చేశారు. బిసిలు 46 శాతం ఉన్నారని సిఎం రేవంత్ రెడ్డి గుండె మీద చేసుకుని చెప్పాలని డిమాండ్ చేశారు. కరెక్టే అయితే సర్వేలో తానిచ్చిన వివరాలు, తన పేరు ఆధార్ కార్డు కొడితే రావాలని చెప్పారు. సర్వే రిపోర్ట్ ను వెబ్ సైట్లో అందుబాటులో ఉంచాలని కవిత డిమాండ్ చేశారు. కులగణనపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే మిస్ అయిన వారి కోసం మళ్లీ అవకాశం ఇవ్వాలన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్ల పెంపు కోసం అసెంబ్లీలో బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు. శాసనసభలో లఘు చర్చతో లాభం లేదన్నారు. బీసీలంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకు అంత చిన్న చూపని ప్రశ్నించారు. జిల్లా పర్యటనలో భాగంగా పెద్దపల్లికి చేరుకున్న ఎమ్మెల్సీ కవితకు పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మేమెంతుంటే.. మాకంత వాటా అంటూ రాహుల్ గాంధీ నినాదం ఇచ్చారని గుర్తుచేశారు. దానిప్రకారం 46.3 శాతం బీసీలు, 10 శాతం బీసీ ముస్లీంలు.. మొత్తం కలిపి 56 శాతం జనాభా ఉందని చెప్పారు. రిజర్వేషన్లను అమలు చేయాలంటూ రాజ్యాంగం పట్టుకొని దేశమంతా తిరిగే రాహుల్ గాంధీ.. బీసీల విషయంలో ఎందుకు వెనక్కితగ్గుతున్నారని నిలదీశారు. 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణలో 83 లక్షల ఇండ్లు, 3.5 కోట్ల జనాభా ఉన్నట్లు తేలిందని చెప్పారు. 2014లో నాటి సీఎం కేసీఆర్ నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో 1.03 కోట్ల ఇండ్లు, 3 కోట్ల 68 లక్షల జనాభా అని తేలిందని వెల్లడించారు. అప్పుడు నాలుగేండ్ల వ్యవధిలో చేసిన సర్వేలోనే 20 లక్షల ఇండ్లు, పెరిగాయి. 2014-2024 వరకు పదేండ్లలో ఎన్ని ఇండ్లు, ఎంత జనాభా పెరిగి ఉండాలన్నారు. ఎన్ని కుటుంబాలు పెరగాలని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల చేసిన సమగ్ర కుల గణనతో కోటి 15 లక్షల ఇళ్లు ఉన్నాయని, రాష్ట్ర జనాభా 3 కోట్ల 70 లక్షలు అని చెబుతున్నదని తెలిపారు. 2011 నుంచి 14 వరకు 20 లక్షల ఇండ్లు పెరిగితే.. 2014 నుంచి పదేండ్లలో సుమారు 60 లక్షల కుటుంబాలు పెరగాలన్నారు. ఏ లెక్కన చూసినా తెలంగాణలో 50 నుంచి 52 శాతం బీసీలు ఉన్నట్లు తెలుస్తుందని వెల్లడించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం 46.2శాతం ఉన్నట్లు తేల్చడం బాధాకరమని చెప్పారు. ఇది ఎంతవరకు సబబని సీఎం రేవంత్ రెడ్డి గుండెమీద చేసుకుని చెప్పాలన్నారు. ఈ కాకి లెక్కలతో అయినా బీసీల రిజర్వేషన్ల పెంచడం కోసం అసెంబ్లీలో బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్లను పెంచిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇదే తరహా మోసాన్ని బీహార్, కర్ణాటకలో చేసిందని విమర్శించారు. తెలంగాణలో కూడా మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.

# తెలంగాణలో కులగణన చేసి చూపాం

(మొదటి తరువాయి)

ఉన్న ఓబీసీలు, దళితులు, ఆదివాసీలు, మైనారిటీలకు హక్కులు దక్కడం లేదంటూ పేర్కొన్నారు. తెలంగాణలో కులగణన పూర్తి చేశాం.. ఈ కులగణనలో ఆశ్చర్యకరమైన విషయాలు బయటపడ్డాయి.. అంటూ లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. తెలంగాణ జనాభాలో 90 శాతం మంది ఓబీసీలు.. దళితులు, ఆదివాసీలు, మైనారిటీలు ఉన్నారంటూ రాహుల్ గాంధీ వివరించారు. బీజేపీలో కూడా 50 శాతం మంది ఎంపీలు ఓబీసీ వర్గానికి చెందిన వాళ్లేనని, కానీ వాళ్లకు మాట్లాడే అధికారం లేదంటూ పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా కులగణన చేపట్టినప్పుడే ఆయా వర్గాలకు న్యాయం జరుగుతుందని స్పష్టంచేశారు. దీని కోసం దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్రపతి ప్రసంగంలో కొత్త విషయాలు లేవని.. నిరుద్యోగ సమస్యను నుంచి దేశం బయట పడలేదని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. మేక్ ఇన్ ఇండియా వల్ల ఎలాంటి మార్పు జరగలేదని వివరించారు. ప్రధాని మోదీ మేక్ ఇన్ ఇండియా నినాదం మంచిదే అయినప్పటికీ.. దాని లక్ష్యం నెరవేరడం లేదన్నారు. నిరుద్యోగ సమస్యను అప్పటి యూపీఏ ప్రభుత్వంతో పాటు ఇప్పటి ఎన్డీఏ సర్కార్ కూడా పరిష్కరించ లేదన్నారు. ఉత్పత్తి రంగంలో చైనా మనకంటే పదేళ్లు ముందుందని, భారత్ పూర్తిగా వెనకబడి పోయిందంటూ పేర్కొన్నారు. తయారీరంగంపై ప్రభుత్వం దృష్టి సారించాలని సూచించారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో గోల్‌మాల్ జరిగిందని తీవ్ర ఆరోపణలు చేశారు రాహుల్‌గాంధీ. ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయన్నారు. ఎన్నికలకు ముందు ఐదు నెలల్లో 70 లక్షల ఓటర్లను చేర్చారని, దీనిపై ఈసీ సమాధానం చెప్పాలంటూ రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ఐదు నెలల్లో కొత్తగా 70 లక్షల ఓటర్లు చేర్చారని.. షిర్డీలో ఒకే భవనంలో 7000 ఓటర్లను చూపించారంటూ రాహుల్ పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికలతో పోలిస్తే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లు పెరిగారని.. ఈసీ ఓటర్ల డేటాను విడుదల చేయాలని రాహుల్ డిమాండ్ చేశారు. ఇకపోతే ప్రధాని నరేంద్రమోడీకి, అమెరికా ప్రెసిడెంట్‌గా డొనాల్డ్ ట్రంప్ స్వీకారోత్సవానికి ఆహ్వానంపై ఆయన ఆరోపణలు చేశారు. దీంతో సభలో ఒక్కసారిగా కాంగ్రెస్ వర్సెస్ బీజేపీగా మారింది. రాహుల్ వ్యాఖ్యల్ని అధికార పక్షం తీవ్రంగా ఖండించింది. రాహుల్ గాంధీ వ్యాఖ్యల్ని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు నేతృత్వంలోని బిజెపి ఎంపీలు తీవ్రంగా వ్యతిరేకించారు. దేశ విదేశాంగ విధానానికి సంబంధించి ఎలాంటి ఆధారాలు లేకుండా ప్రకటనలు చేయవద్దని అన్నారు. డొనాల్డ్ ట్రంప్ ప్రమాణస్వీకార కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆహ్వానం పొందడానికి విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్‌ని అమెరికాకు పంపాల్సిన అసవరం లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని ఎగతాళి చేస్తూ, ఆర్థిక విధానాలను తీవ్రంగా పరిగణించాల్సి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదని అన్నారు. 'మేము అమెరికాతో మాట్లాడినప్పుడు, మా ప్రధానమంత్రి ఆహ్వానం కోసం విదేశాంగ మంత్రిని మూడు-నాలుగు సార్లు పంపము ఎందుకంటే మాకు పొడక్షన్ సిస్టమ్ ఉండి, మనం ఈ సాంకేతిక పరిజ్ఞానాలపై పని చేస్తుంటే, అమెరికా అధ్యక్షుడు ఇక్కడికి వచ్చి ప్రధానమంత్రిని ఆహ్వానిస్తారు' అని రాహుల్ గాంధీ ఎద్దేవా చేశారు. దీనిపై కేంద్రమంత్రి కిరణ్ రిజిజు మాట్లాడుతూ.. 'ప్రతిపక్ష నాయకుడు అంత తీవ్రమైన, ఆధారాలు లేని ప్రకటనలు చేయవద్దు. ఇది రెండు దేశాల సంబంధాలకు సంబంధించిన విషయం. ఆయన దగ్గర ఆధారాలు ఉంటే, విదేశాంగ మంత్రి ఏ ప్రయోజనాల కోసం అమెరికా వెళ్లారో చెప్పాలని సవాల్ చేశారు. రాహుల్ గాంధీ చైనా అంశాన్ని లేవనెత్తుతూ.. లడఖ్‌లో చైనా సైన్యం చొరబాటు గురించి ప్రధాని చేసిన వాదనలకి విరుద్ధంగా భారత సైన్యం వాదలు ఉన్నాయనడంపై స్పీకర్ ఓం బిర్లా ఆగ్రహం వ్యక్తం చేశారు. మీరు మాట్లాడే మాటలకు ఆధారాలు సమర్పించాల్సి ఉంటుందని అన్నారు.

# ఉప ఎన్నికలకు సిద్ధం కండి


(మొదటి తరువాయి)

ధర్మాసనం వెల్లడించింది. ఇక, పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోకుండా తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కాలయాపన చేస్తున్నారని సుప్రీంకోర్టులో కేటీఆర్ జనవరి 29న రిట్ పిటిషన్ దాఖలు చేశారు. స్పీకర్ వెంటనే అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని కోర్టును కోరారు. అలాగే, ఫిరాయింపులపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌పై కూడా విచారణ కొనసాగుతుంది. ఈ క్రమంలో.. ఈ రెండు పిటిషన్లను కలిపి ఈ నెల 10వ తేదీన విచారిస్తామని సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం వెల్లడించింది. ఈ నేపథ్యంలో పార్టీ మారిన వారిపై వేటు పడటం ఖాయమని, ఉప ఎన్నికలకు పార్టీ శ్రేణులు, కార్యకర్తలు సిద్ధం కావాలని ఈ సందర్భంగా కేటీఆర్ పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ మీద గెలిచిన ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, దానం నాగేందర్, తెల్లం వెంకటరావు, పోచారం శ్రీనివాస్ రెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, కాలె యాదయ్య, ప్రకాష్ గౌడ్ , అరికెపూడి గాంధీ, గూడెం మహిపాల్ రెడ్డి, డాక్టర్ సంజయ్ కుమార్‌లు కాంగ్రెస్‌లోకి పార్టీలో చేరారు. వీళ్లపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికే తెలంగాణలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. కేటీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌పై సోమవారం జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. బీఆర్ఎస్ తరపున సీనియర్ న్యాయవాది ఆర్య రామసుందరం వాదనలు వినిపించారు. ఇదే వ్యవహారంపై గతంలో దాఖలైన పిటిషన్‌కు కేటీఆర్ వేసిన పిటిషన్‌ను ధర్మాసనం జతచేసింది. కేటీఆర్ వేసిన పిటిషన్‌ను.. దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు అనర్హత పిటిషన్‌తో కలిపి విచారిస్తామని సుప్రీం ధర్మాసనం స్పష్టంచేసింది. పాత పిటిషన్‌తో కలిపి కేటీఆర్ పిటిషన్‌పై విచారణ చేస్తామని చెబుతూ తదుపరి విచారణను సుప్రీంకోర్టు ఈ నెల 10కి వాయిదా వేసింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేయాలంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వేసిన పిటిషన్‌పై రెండు రోజుల క్రితం సుప్రీంలో విచారణ జరుగగా.. సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. తెలంగాణ స్పీకర్‌పై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోవడంలో తెలంగాణ స్పీకర్ ఆలస్యం చేయడాన్ని తప్పుపట్టింది. ఇంకా ఎంత సమయం కావాలంటూ గత విచారణలో గట్టిగా ప్రశ్నించింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపులపై నిర్ణయం తీసుకోవడానికి మీ దృష్టిలో తగిన సమయం అంటే ఎంత.. మహారాష్ట్ర తరహాలో శాసనసభ గడువు ముగిసేదాకనా అని ప్రశ్నించింది. స్పీకర్‌కు ఎంత సమయం కావాలో మీరే కనుక్కుని చెప్పాలంటూ న్యాయవాది ముకుల్ రోహత్గీని ఆదేశించింది. ఆపై తదుపరి విచారణను వాయిదా వేసింది.

# ప్రతిపక్షాల అడ్డంకులను ఎదుర్కొంటాం

(మొదటి తరువాయి)

చెప్పారు. సర్వేకు వెళ్లిన అధికారులపైకి కుక్కలను వదిలారని, సర్వే సజావుగా సాగనీయకుండా అనేక అడ్డంకులు సృష్టించారని పొన్నం గుర్తు చేశారు. అప్పుడు సర్వేల్లో పాల్గొనని వాళ్లు మళ్లీ వివరాలు ఇచ్చేందుకు అవకాశం ఇస్తున్నట్లు మంత్రి చెప్పారు. కులగణన సర్వేపై తప్పుడు వార్తలను వ్యాపింపజేయడం అంటే అది బలహీనవర్గాలపై దాడే అవుతుందని చెప్పారు. ప్రతిపక్షాల అడ్డంకులను ఎదుర్కొంటామని మంత్రి చెప్పారు. దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న కులగణన సమస్యను పరిష్కరించామని అన్నారు. బీసీ రిజర్వేషన్లపై ప్రతి రాజకీయ పార్టీ స్టాండ్ చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు. సమగ్ర కులగణన సర్వే చేపట్టిన కేసీఆర్.. ఇప్పటి వరకు ఆ వివరాలను బయటపెట్టలేదని పొన్నం ప్రభాకర్ గుర్తు చేశార. పదేండ్ల పాటు సమాచారాన్ని దాచిన ఆయన ప్రజలకు క్షమాపణ చెప్పాలని



డిమాండ్ చేశారు. కేసీఆర్ కుటుంబంలో కవిత మాత్రమే వివరాలు ఇచ్చారని చెప్పారు. మిగతా ఎవరూ తమ వివరాలను సర్వే అధికారులకు వెల్లడించలేదని చెప్పారు.

# నేటినుంచి రాష్ట్రంలో ఇంటర్ ప్రాక్టికల్స్

(మొదటి తరువాయి)

ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 వరకు ప్రాక్టికల్ పరీక్షలు జరుగుతాయి. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ సంవత్సరం మొదటి సారి సీసీ కెమెరాల నిఘాలో ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా 208 కేంద్రాలు ఏర్పాటు చేశారు. జూనియర్ కళాశాలల్లో ఏర్పాటు చేసే సీసీ కెమెరాలను ఇంటర్మీడియట్ బోర్డు కార్యాలయంలోని కమాండ్ కంటోల్ కేంద్రానికి అనుసంధానం చేశారు. కమాండ్ కంట్రోల్ కేంద్రం నుంచి ఉన్నతాధికారులు ప్రాక్టికల్ పరీక్షలను పర్యవేక్షించనున్నారు. ాష్ట్రంలో ప్రైవేట్, ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులకు ప్రాక్టికల్స్ చేయకుండానే ప్రాక్టికల్ పరీక్షలకు హాజరవు తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. గ జూనియర్ కళాశాలల్లో ఎక్కువగా థీయరీపైనే దృష్టి సారించి, ప్రాక్టికల్స్‌ను విస్మరించారన్న విమర్శలు ఉన్నాయి. కొన్ని కాలేజీల్లో అవసరమైనా సామాగ్రి లేకపోవడం, మరికొన్నింటిలో నేర్పించే సిబ్బంది లేకపోవడంతో విద్యార్థులు ప్రాక్టికల్స్‌కు దూరం కావాల్సిన పరిస్థితి నెలకొంటుంది. ప్రాక్టికల్స్‌లో ఫుల్ మార్కులు వేయించొచ్చులే అన్న ధీమా ప్రైవేట్ కళాశాలలు నామమాత్రంగానే ప్రయోగాలు నిర్వహించి, తమ విద్యార్థులకు ఫుల్ మార్కులు వేసుకుంటున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. ఈ ఆరోపణల నేపథ్యంలో తొలిసారి రాష్ట్రంలో సిసి కెమెరాల నిఘాలో ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. గతంలో మాదిరిగా ఈసారి కూడా విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షల్లో పూర్తి మార్కులు వస్తాయా..? లేదా..? అనేది చూడాలి. ఇంటర్ సైన్స్ గ్రూప్‌లకు చెందిన విద్యార్థుల ప్రాక్టికల్ మార్కులు కీలకం. ఇంటర్ ప్రాక్టికల్స్‌లో ఎంపిసి వారికి 60 మార్కులు, బైపిసి వారికి 120 మార్కులు ఉన్నాయి. అయితే విద్యార్థులు వందకు వంద మార్కులు వస్తే తప్ప సంతృప్తి చెందడం లేదు. ఈ నేపథ్యంలో విద్యార్థులు వందకు వంద మార్కులు రావడంలో ప్రాక్టికల్ మార్కులు కీలకంగా మారనున్నాయి.

## ట్రంప్ బెదరింపులతో కరెన్సీల్లో ఒడిదుడకులు

(మొదటి తరువాయి)

స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో కొనసాగుతున్నాయి. ఇదే సమయంలో ట్రంప్ అధిక సుంకాల విధింపులు, అమెరికా డాలర్‌కు ఉన్న అధిక డిమాండ్ వల్ల ఇది జరిగిందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. ట్రంప్ సుంకాల బెదిరింపులు ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల కరెన్సీలను ప్రభావితం చేశాయి. దీంతో డాలర్‌కు పెరిగిన డిమాండ్ కారణంగా రూపాయి మరింత పతనమైంది. ముఖ్యంగా చమురు దిగుమతులు, డాలర్ క్రయవిక్రయాల నేపథ్యంలో అమెరికా డాలర్ సూచిక వృద్ధి చెందడం వల్ల భారత రూపాయి మరింత బలహీనంగా మారింది. రూపాయి విలువ 87.29 వద్ద ప్రారంభమైంది. ఇది శుక్రవారం ముగింపుతో పోలిస్తే 67 పైసలు తగ్గింది. ఇక డాలర్ విషయానికి వస్తే ఇండెక్స్ 109.77 వద్ద ట్రేడవుతోంది, ఇది గతంతో పోలిస్తే 1.30 శాతం పెరిగింది. ఈ పరిణామాలు యూరో, యెన్, ఇతర ఆసియా కరెన్సీలపై కూడా ప్రభావం చూపించాయి. యూరో 1.0224, జపాన్ యెన్ 155.54కి పడిపోయాయి. ఈ సమయంలో బ్రెంట్ క్రూడ్ చమురు ధరలు 0.71 శాతం పెరిగి 76.21కి చేరుకున్నాయి.

## బీజేపీ జిల్లాల అధ్యక్షుల నియామకం

(మొదటి తరువాయి)

త్వరలోనే జరగనుంది. ఈ జిల్లాల్లో పోటీ తీవ్రంగా ఉండటంతో పెండింగ్ లో పెట్టినట్టు సమాచారం. 27 జిల్లాలకు గాను రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు ఏడుగురు ఉన్నారు. అలాగే వైశ్యులు ఇద్దరు, కమ్మ సామాజిక వర్గానికి చెందిన ఒకరు ఉన్నారు. మొత్తంగా 10 మంది ఓసీలకు జిల్లా అధ్యక్ష పదవులు దక్కాయి. 15 మంది బీసీలకు ఈ సారి అవకాశం లభించింది. వీరిలో మున్నూరు కాపులు ఆరుగురు, గౌడ కులస్తులు నలుగురు, ఇతర బీసీలు ఐదుగురు ఉన్నారు. ఇద్దరు ఎస్సీలకు బీజేపీ డిస్టిక్ట్ ప్రెసిడెంట్ పోస్టులు లభించగా.. ఎస్టీలకు అవకాశం ఇవ్వలేదు. మొత్తంగా 27 జిల్లాల అధ్యక్షుల్లో ఒక మహిళ ఉన్నారు. జనగామ చౌడ రమేష్, ఆసిఫాబాద్ శ్రీశైలం ముదిరాజ్, కామారెడ్డి నీలం చిన్న రాజులు, ములుగు బలరాం, మహబూబ్ నగర్ శ్రీనివాస్ రెడ్డి, జగిత్యాల యాదగిరి బాబు, మంచిర్యాల వెంకటేశ్వర్లు గౌడ్ పెద్దపల్లి సంజీవరెడ్డి ,ఆదిలాబాద్ బ్రహ్మానందరెడ్డిలు నియమితులు అయ్యారు.

## నేడు అసెంబ్లీ ప్రత్యేక సమావేశం

(మొదటి తరువాయి)

అనుగుణంగా చర్చించి ఎస్సీ వర్గీకరణపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ ప్రత్యేక సమావేశానికి రావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విపక్ష నేత కెసిఆర్‌కు సూచించారు. ఆయన వస్తారా లేదా అన్నది అనుమానంగానే ఉంది. ఇకపోతే బిసి కమిషన్ నివేదికను ఉదయం జరిగే కేబినేట్ సమావేశంలో చర్చించి ఆమోదిస్తారు. అనంతరం అసెంబ్లీలో చర్చకు పెడతారని అంటున్నారు. ఎస్సీ వర్గీకరణపై క్యాబినెట్ సబ్ కమిటీ ఛైర్మన్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో సమావేశం జరిగింది. క్యాబినెట్ సబ్ కమిటీకి, ఏకసభ్య కమిషన్ విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అఖ్తర్ మధ్య కీలక భేటీ కొనసాగింది. ఈ మీటింగ్ లో ఉత్తమ్ కుమార్ తో పాటు కమిటీ వైస్ ఛైర్మన్ దామోదర్ రాజనర్సింహ, మంత్రి పొన్నం ప్రభాకర్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్యాబినెట్ సబ్ కమిటీకి ఎస్సీ వర్గీకరణ నివేదికను ఏక సభ్య కమిషన్ అందజేసింది. ఆగస్టు 1వ తేదీ, 2024న సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది.అయితే, తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ అమలు చేసేందుకు అధ్యయనం కోసం రాష్ట్ర సర్కార్ 2024 అక్టోబర్ 11న హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అఖ్తర్‌ను ఏకసభ్య కమిషన్‌గా నియమించింది. రెండు నెలల్లో అధ్యయనం చేసి తుది నివేదికను కేబినెట్ సబ్ కమిటీకి ఇవ్వాలని సూచించింది. దీంతో అధ్యయనం పూర్తి చేసిన కమిషన్ ఈరోజు సబ్ కమిటీకి రిపోర్టును అందజేసింది. కేబినెట్ సబ్ కమిటీ తిరిగి మరోసారి సమావేశం అయ్యింది. సచివాలయంలో చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన భేటీలో మళ్లీ సమావేశం అయ్యారు. కాగా, మంగళవారం జరిగే ప్రత్యేక అసెంబ్లీ సమావేశంలో తెలంగాణ సర్కార్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో అనేది వేచి చూడాల్సిందే. ఈ సమావేశాల్లోనే బిసి రిజర్వేషన్లు, కులగణనపై సుదీర్ఘ చర్చ జరుపబోతున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463

# బడ్జెట్ లో తెలంగాణ పట్ల వివక్ష చూపిన బీజేపీ ప్రభుత్వం







**-8 మంది ఎంపీలు,ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా తెలంగాణకు బడ్జెట్ లో సున్నా**

**-బడ్జెట్ కేటాయింపులో తెలంగాణకు తీవ్ర అన్యాయం**

**-వర్ధన్నపేటలో కాంగ్రెస్ శ్రేణుల నిరసన**

**వర్ధన్నపేట,03ఫిబ్రవరి,తరంగాలు:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రం పట్ల తీవ్ర వివక్ష చూపిందని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య అన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో తెలంగాణ పట్ల వివక్షకు నిరసనగా కార్యక్రమాలు చేపట్టాలని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ పిలుపు మేరకు,శాసన సభ్యులు కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు సోమవారం వర్ధన్నపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్ లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబిడి రాజిరెడ్డి,వర్ధన్నపేట టౌన్ ప్రసిడెంట్ మైస సురేష్ఆధ్వర్యలో భారీ ర్యాలీ నిర్వహించి ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్,ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షులు నరుకుడు వెంకటయ్య,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి,వర్ధన్నపేట టౌన్ ప్రెసిడెంట్ మైస సురేష్ కుమార్ లు మాట్లాడుతూ. తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాధనలలో కేంద్ర బడ్జెట్ నిధులు దక్కలేదని,పలు ప్రాజెక్టులు,పథకాలకు,నిధులు మంజూరు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ఢిల్లీ వెళ్లి ప్రధాని మోదీకి వినతి పత్రం ఇచ్చినప్పటికీ బడ్జెట్ లో కేంద్రం తెలంగాణకు మొండి చెయ్యి చూపిందని మండిపడ్డారు. కేటాయింపులపై రాష్ట్ర ఆర్థిక శాఖ కేంద్రానికి విడిగా వివరాలను పంపిందని అయినా ప్రధాన ప్రాజెక్టులకు నిధులేవి పెద్దగా రాలేదని,గత మూడేళ్లుగా కేంద్రం నుంచి గ్రాంట్ల పద్దు కింద పూర్తి స్థాయిలో నిధులు దక్కలేదని ఆరోపించారు.దాదాపు పదేళ్లుగా విభజన హామీల అమలు కోసం ఎదురు చూస్తున్న తెలంగాణకు ఈ సారి కూడా కేంద్ర బడ్జెట్ లో నిరాశే మిగిలిందన్నారు.బయ్యారం స్టీల్ ప్లాంట్ ఊసే లేదు,అదిలాబాద్ సిమెంట్ ప్లాంటు పునరుద్ధరణ లేదు,నిజామాబాద్ పసుపు బోర్డుకు నిధులు ఇవ్వలేదని వాపోయారు.ఆహార భద్రత చట్టానికి గతంలో 2.70 లక్షల కోట్లు కేటాయిస్తే, ప్రస్తుత్వం 2.04 కోట్లకు కుదించడం దుర్మార్గమని అన్నారు.ఈకార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు సమ్మెట సుధీర్,తుమ్మల రవీందర్, మంచాల రామకృష్ణ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రతి బానుప్రసాద్,మార్కెట్ డైరెక్టర్లు ఎద్దు శ్రీనివాస్, మల్యాల దేవేందర్,టెంపుల్ డైరెక్టర్ బండి సరిత,ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా కార్యదర్శి చిదుముల్ల భాస్కర్,ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా నాయకులు తూల్ల రవి,టౌన్ కాంగ్రెస్ నాయకులు సిలివేరు శ్రీధర్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మల్లెపాక సమ్మయ్య,మాజీ డైరెక్టర్ మాదవి, తాటికాయల దిలీప్,బిర్రు రాజు, పోసాని దేవేందర్ రావు, మరుపట్ల ప్రశాంత్,ఎండీ సోహెల్, జన్ను బిక్షపతి, అనిమిరెడ్డి రామచంద్రారెడ్డి, దుప్పెల్లి రమేష్, దుబ్బ యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఏజెన్సీ ని బ్లాక్ లిస్టులో పెట్టాలి



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో ఫిబ్రవరి 3(తరంగాలు):** చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీ తెలుగు రిటైర్డ్ లెక్చరర్ ఎస్సీ మహిళ దాస్యం రూత్ వేరికి చెందిన 400 గజాల స్థలాన్ని ఆక్రమించి అక్రమంగా ఎటువంటి పంచాయతీ అనుమతులు లేకుండా పెద్ద షెడ్డు నిర్మాణం చేయడం జరిగిందని ఆ షెడ్డును వెంటనే కూల్చివేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మెడికల్ కళాశాలలో ప్రైవేటు ఏజెన్సీని బ్లాక్ లిస్టులో పెట్టాలి షెడ్యూల్ క్యాస్ట్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ హాస్టల్లో డిస్ప్లిన్ కమిటీ ఫుడ్ కమిటీ హాస్టల్ మెస్ కమిటీ గేమ్స్ కమిటీ లను ఏర్పాటు చేయాలని సర్కులర్ ఉన్న జిల్లా అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు వెంటనే కమిటీలు వేయాలి అంబేద్కర్ భవన్ కమిటీ ఎమ్మెల్యే సమక్షంలో ఏర్పాటుచేసి వెంటనే అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ ని వాడుకలోకి తీసుకురావాలని తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కలెక్టరేట్లో జరిగిన గ్రీవెన్స్ లో కలెక్టర్ కి వినతి పత్రాలు అందించడం జరిగింది.ఈ సందర్భంగా తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట శివశంకర్ మాట్లాడుతూ రిటైర్డ్ లెక్చరర్ శ్రీరామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాల లెక్చరర్ దాస్యం రూత్ మేరీ 400 గజాల స్థలం భూమిని ఒక వ్యక్తి ఆక్రమించుకొని షెడ్డు కట్టడం జరిగిందని తెలిపారు. ప్రవేట్ ఏజెన్సీ యాజమాన్యం మొట్టమొదటిగా మెడికల్ కళాశాలలో 32 పోస్టులు అందులో రెండు పోస్టులు మాత్రమే కలెక్టర్ అనుదీప్ నింపడం జరిగిందని మిగతా 30 పోస్టులు మొదటి విడత అదేవిధంగా రెండో విడతలో 49 పోస్టులలో మొత్తం 49 పోస్టులు ఏజెన్సీ యాజమాన్యం అక్రమ పద్ధతుల్లో ఒక్కొక్క పోస్టును మూడు లక్షల నుంచి ఐదు లక్షలకు అమ్ముకున్నారని దీనిపై తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం నేషనల్ ఎస్సీ కమిషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. అర్హతలు లేవని 25 మందిని ఎటువంటి అర్హతలు లేవు అని ఉద్యోగంలో నుండి తీసివేసినారని మళ్ళీ వారిని దొడ్డిదారిన రాజకీయ నాయకుల పలుకుబడితో ఉద్యోగాల్లోకి తీసుకొని మళ్లీ యదేచ్చగా ఉద్యోగాలు చేస్తున్నారని అన్నారు. పోస్టులు అమ్ముకుంటున్నారని వెంటనే ప్రైవేట్ ఔట్సోర్సింగ్ ఏజెన్సీని బ్లాక్ లిస్టులో పెట్టాలని ఏజెన్సీ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు బ్రహ్మచారి హరి సింగ్ బాలు తదితరులు పాల్గొన్నారు.

# డా.స్పందనను సన్మానించిన

**-బీసీ సంఘం నాయకులు**



**మిర్యాలగూడ ఆర్సి,3ఫిబ్రవరి,తరంగాలు:** మిర్యాలగూడ పట్టణంలోని, డాక్టర్ స్పందన హాస్పిటల్ లో డాక్టర్ స్పందన ను బీసీ సంఘం నాయకులు శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘంజిల్లా మహిళా కార్యదర్శి బంటు కవిత, బీసీ సంఘం నాయకులు చేగొండి మురళీ యాదవ్, సత్య ప్రకాష్ నాయుడు, సురేష్ ,అంజి యాదవ్ ,తదితరులు పాల్గొన్నారు.

# నూతన క్యాలెండర్ని ఆవిష్కరించిన మండల వైద్యాధికారి వంశీకృష్ణ




**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 03(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ చేతుల మీదుగా నేటి సామాన్యుడు దిన పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ని ఆవిష్కరించారు . ఈ సందర్భంగా డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ నేటి సామాన్యుడు దిన పత్రిక యాజమాన్యానికి , విలేకర్ల బృందానికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు . మండల ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు . మీకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు వచ్చిన వెంటనే మీ గ్రామంలో ఉన్న హెల్త్ సెంటర్ కి వెళ్లి ఏఎన్ఎం , ఆశా కార్యకర్తలను కలవాలని వారు మీకు ప్రాథమిక వైద్య సేవలు అందించి మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపిస్తారని అన్నారు . ఇక్కడికి వచ్చిన పేషంట్లకు వైద్యులు సిబ్బంది సహకారంతో వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఇస్తారని తెలిపారు . ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రభుత్వం ఆదేశాల మేరకు ఎలాంటి అవేర్ నెస్ కార్యక్రమాలు చేసిన వాటిని ప్రచురిస్తూ మాకు సహకరిస్తున్న నేటి సామాన్యుడు దిన పత్రికని అభినందించారు . ఈ కార్యక్రమంలో టీ జే యూ మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు , నేటి సామాన్యుడు దిన పత్రిక ప్రతినిధి గుర్రం మల్లేష్ , హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

# జంపాల ఝాన్సీ పార్థివ దేహానికి మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు నివాళి





**మిర్యాలగూడ ఆర్సి, 3ఫిబ్రవరి,తరంగాలు:** మిర్యాలగూడ పట్టణం చైతన్య నగర్ 1వ వార్డుకు చెందిన జంపాల ఝాన్సీ అమెరికాలో స్థిరపడ్డారు. ఇటీవల ఆకస్మికంగా మృతి చెందిన విషయం తెలుసుకున్న మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు వారి స్వగృహమునకు వెళ్లి ఝాన్సీ పార్థివ దేహాన్ని సందర్శించి, పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసి,వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో వారి వెంట 1వ వార్డు బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పూనాటి లక్ష్మీనారాయణ, అన్నపర్తి గంగాధర్,కూనాల గోపాలకృష్ణ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# మండల యూత్ ఉపాధ్యక్ష పదవికి రాజీనామా

**జఫర్గడ్ ప్రతినిధి ఫిబ్రవరి 3 (తరంగాలు):** మండల యూత్ నాయకులు రడపాక రాజ్ కుమార్ తన వ్యక్తిగత కారణాలవల్ల మండల యూత్ ఉపాధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. తన రాజీనామా పత్రాన్ని రాష్ట్ర అధ్యక్షుడు జక్కడి శివ చరణ్ రెడ్డి జిల్లా అధ్యక్షులు బోనాసికాంత్ కుమార్ లకు తన రాజీనామా పత్రాన్ని ఇస్తున్నట్లు అలాగే నా రాజీనామా పత్రాన్ని ఆమోదించాలని కోరారు.

## మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ పరామర్శించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి





**జఫర్గడ్ ప్రతినిధి,ఫిబ్రవరి 3 (తరంగాలు ):** బీజేపీ నాయకులు, వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ తల్లియ్టన ఆరూరి వెంకటమ్మ మరణించగా వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ , వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ను పరామర్శించిన రాజయ్య



**జఫర్గడ్ ప్రతినిధి, ఫిబ్రవరి 3(తరంగాలు):** మండలంలోని ఉప్పుగల్ గ్రామంలో వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ తల్లి ఆరూరి వెంకటమ్మ మరణించగా తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రివర్యులు, స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే శ్రీ డాక్టర్ తాటికొండ రాజయ్య ఉప్పుగల్ కు వెళ్ళి మరణించిన వెంకటమ్మ పార్థివ దేహాన్ని సందర్శించి, నివాళులు అర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ కార్యక్రమంలో అందుబాటులో ఉన్న మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంఈఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడిగా ఇంజ మహేష్ మాదిగ



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 03(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా, రాజపేట మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన ఇంజ మహేష్ మాదిగ తెలంగాణ రాష్ట్ర ఎంఈఎఫ్(మాదిగ ఉద్యోగుల సమాఖ్య)రాష్ట్ర అధ్యక్షుడు మంద దేవేంద్ర ప్రసాద్ మాదిగ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెపాక వెంకన్న ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడిగా ఇంజ మహేష్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా కొండపల్లి సురేష్ మాదిగను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ యొక్క పత్రాన్ని సోమవారం రోజు హైదరాబాదులో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చేతుల మీదుగా తీసుకోవడం జరిగింది. జిల్లా అధ్యక్షులు ఇంజ మహేష్ మాట్లాడుతూ మా ఎన్నికలకు సహకరించిన రాష్ట్ర ఎంఈఎఫ్ నాయకులకు, యాదాద్రి భువనగిరి జిల్లా ఎంఈఎఫ్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు,ఎంఎస్పి నాయకులకు, ఎమ్మెస్ఎఫ్ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# సత్తా చాటిన వరంగల్ పోలీసులు





**-ఇంతజార్గంజ్ ఇన్స్పెక్టర్ యంఏ షుకూర్ జట్టును అభినందించిన వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ**



**వరంగల్ ప్రతినిధి,3ఫిబ్రవరి, తరంగాలు :** కరీంనగర్ లో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన పోలీస్ క్రీడా పోటీలలో వరంగల్ పోలీసులు సత్తా చాటారు.కరీంనగర్ లో జరిగిన పోలీస్ క్రీడా పోటీలలో వరంగల్ కమిషనర్ రేట్ పోలీసులు ఇంతజార్గంజ్ ఇన్స్పెక్టర్ యంఏ షుకూర్ నేతృత్వంలోని హాకీ జట్టు ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర ద్వితీయ స్థానం సాధించింది.ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ జట్టు కెప్టెన్ శుకూర్ తో పాటు జట్టు సభ్యులందరికి అభినందనలు తెలియజేశారు.

**-స్విమ్మింగ్ క్రీడాకారులకు సీపీ అభినందనలు**

పోలీస్ హెడ్ క్వార్టర్స్ హనుమకొండ లో 3వ తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడలలో పతకాలు సాధించిన వరంగల్ పోలీస్ కమిషనరేట్ క్రీడాకారులకు అభినందన సభను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా 28 జనవరి నుండి 01 ఫిబ్రవరి వరకు 3వ తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ - 2025 కరీంనగర్ జిల్లాలో నిర్వహించిన స్విమ్మింగ్ 100 మీటర్స్ బటర్ ఫ్లై , 4ఐ100 మీటర్స్ ఫ్రీ స్టైల్ రిలే విభాగంలో కాంస్య పతకం (బ్రాంజ్ మెడల్) సాధించిన స్విమ్మింగ్ క్రీడాకారులు ఆర్.ఐ (ఎం.టి.ఓ) టీ.శ్రీధర్,పోలీస్ హెడ్ కానిస్టేబుల్ గొర్రె శంకర్, పోలీస్ కానిస్టేబుల్స్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు),రాపంగి వీరన్న, మహేష్ కర్ణాకర్, భీమగోని ప్రశాంత్ లను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ (ఐపిఎస్) అభినందించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ (ఐపిఎస్), వరంగల్ పోలీస్ కమిషనరేట్ స్పోర్ట్స్ జట్టు మేనేజర్ ఏ.సి.పి నాగయ్య, స్విమ్మింగ్ ఇంచార్జ్ ఆర్.ఐ (ఎం.టి.ఓ) టీ.శ్రీధర్,పోలీస్ ఉన్నతాధికారులు, ఇతర క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు అన్యాయం

**-మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వంపై నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు**



**పర్వతగిరి,(ఫిబ్రవరి 3)తరంగాలు:** మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మరియు వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు మరియు మండల పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ నాయకత్వంలో మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ వద్ద భారీ ఎత్తున నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు మాట్లాడుతూ. .కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో మన రాష్ట్రానికి మళ్లీ గత బడ్జెట్ లాగానే ఈ సంవత్సరం కూడా బిజెపి ప్రభుత్వం ఇచ్చింది గుండు సున్నా అనీ, ఇలా బడ్జెట్ విషయంలో తెలంగాణకు అన్యాయం చేస్తూ, చిన్నచూపు చూస్తున్నారని, తెలంగాణకు న్యాయం జరిగేంత వరకు బిజెపి ప్రభుత్వం పైన కాంగ్రెస్ ప్రభుత్వ పోరాటం ఆగదని హెచ్చరించారు. కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రం నుండి 8 మంది ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు కేంద్ర ప్రభుత్వానికి ప్రాతినిధ్యం వహిస్తూ, పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టులకు జాతీయ హోదా, బయ్యారం స్టీల్ ప్లాంట్, మైనింగ్ యూనివర్సిటీ, వరంగల్ కు కొత్త ఎయిర్ పోర్టు హామీలను నెరవేర్చకపోవడం, నిధులు కేటాయించకపోవడం సిగ్గుచేటనీ,వారు వెంటనే రాజీనామా చేయాలని, చేయని యెడల కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి ఇండ్లను ముట్టడించడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో 33 గ్రామాల పార్టీ అధ్యక్షులు, మండల మహిళా అధ్యక్షురాలు సువార్త బిక్షపతి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గొడుగు వినయ్, ఐనవోలు దేవస్థానం డైరెక్టర్ దారంపూర్ణ చందర్, మాజీ కోఆప్షన్ మెంబర్ ఎండి సర్వర్, ఎస్సీ సెల్ నాయకుడు నరకుడు రవీందర్,మైనార్టీ మహిళా సభ్యురాలు షేక్ సుల్తాన్, సీనియర్ నాయకులు బీలు నాయక్, దొనికి కొమురయ్య, జంగ సాంబయ్య,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు ప్రసారం చేస్తున్న ఛానెల్స్,వ్యక్తులపై పిర్యాదు

**-మోటకొండూరు పోలీసు స్టేషన్లో పిర్యాదు చేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంగాపురం మల్లేష్,కాంగ్రెసు నాయకులు**



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 03(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలో కాంగ్రెసు పార్టీ మండల అధ్యక్షుడు గంగాపురం మల్లేశం, కాంగ్రెసు పార్టీ నాయకులు మోటకొండూరు పోలీసు స్టేషన్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పైన సోషల్ మీడియాతో పాటు పలు చానల్స్ లలో, తప్పుడు కథనాలు తప్పుడు ప్రచారాలు చేస్తున్న వారిపై సోమవారం రోజు ఫిర్యాదు చేసినారు. తప్పుడు వార్తలు తప్పుడు ప్రచారాల వల్ల ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రతిష్టకు భంగం కలిగిస్తూ నిరాధారణమైన ఆరోపణలు చేస్తూన్న వారిపై వెంటనే కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ సోషల్ మీడియాలో తప్పుడు కథనాలు, తప్పుడు ప్రచారాలు చేస్తే చట్టం తన పని తాను చేస్తుందని హెచ్చరించారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు అభివృద్ధి కార్యక్రమాల మీద దృష్టి పెడితే బిఆర్ఎస్, బిజెపి నాయకులు అబద్ధపు ప్రచారాల మీద దృష్టి పెడుతున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మోటకొండూర్ మండలంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI. TELTEL/2022/83463
Tharangalu Daily News Paper

# విష్ణుమూర్తి తల్లి మంగాయమ్మ సేవలు చిరస్మరణీయం









**-ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్**

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (తరంగాలు):** అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ గా విధులు నిర్వహిస్తున్న సబ్బతి విష్ణుమూర్తి తల్లి సబ్బతి మంగాయమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. ఆమె మృతదేహాన్ని భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ తోపాటు వర్ధన్న పేట శాసనసభ్యులు గడ్డం వివేక్, వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, మాలమహానాడు జాతీయ అధ్యక్షులు చెన్నయ్య, ప్రముఖ జాతీయ అంబేద్క రిస్ట్ దిగంబర్ తదితరులు సందర్శించి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ మాట్లాడుతూ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ గా విధులు నిర్వహిస్తున్న సబ్బతి విష్ణుమూర్తి తనకు అత్యంత సన్నిహితులని ఆయన తల్లి మృతి చెందడం బాధాకరమన్నారు. అన్ని ప్రేమలలోకి అమ్మ ప్రేమ నిస్వార్ధమైనదని నిష్కపటమైనదని త్యాగపూరితమైనదని పేర్కొన్నారు. దేవుని ప్రేమలోనైనా తారతమ్యాలు ఉండవచ్చు గాని అమ్మ ప్రేమలో పక్షపాతం ఉండదని అటువంటి నిస్వార్ధమైన నిష్కపటమైన త్యాగపూరితమైన ప్రేమను తన కుటుంబ సభ్యులకు పంచడం జరిగిందన్నారు. దివంగత సబ్బతి మంగాయమ్మ మహిళ లోకానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. మంగాయమ్మ కొన్ని విలువలతో జీవించిన గొప్ప మాతృమూర్తి అని కొనియాడారు. సమాజ హితానికి తోడ్పడే వారిగా తీర్చిదిద్దడంలో మంగాయమ్మ కృషి ఎంతో ప్రశంసనీయమైనదని అందువలననే విష్ణుమూర్తి డైనమిక్ పోలీస్ అధికారిగా ఎదగడం జరిగిందన్నారు. కన్నతల్లి రుణాన్ని తీర్చుకోవడానికి ఆమె వ్యాధిగ్రస్తురాలు అయినప్పటికీ రెండు సంవత్సరాల నుండి కుమారులు విష్ణుమూర్తి, శివ మూర్తి ఇద్దరు ఆమెను కంటికి రెప్పలా కాపాడుతూ వైద్యాన్ని అందిస్తూ రెండు సంవత్సరాలు ప్రయాసపడ్డారని ఇది ఎంతో గొప్ప తల్లికి అందించే సేవ అని పేర్కొన్నారు. ఈ ఆత్మీయ నివాళి కార్యక్రమంలో ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ తో పాటు మాల మహానాడు రాష్ట్ర నాయకులు మాజీ జడ్పిటిసి సభ్యులు గిడ్ల పరంజ్యోతి రావు, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పూల రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పురి నవతన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, అంతోటి పాల్, కుటుంబ సభ్యులు విష్ణుమూర్తి, శివమూర్తి, సుమిత్ర దేవి, కౌసల్యాదేవి, అల్లుడు అభ్యుదయ వాది ఆంగ్లభాష ప్రావీణ్యుడు మంచాల స్వామి, ఇతర కుటుంబ సభ్యులుముఖ్య అతిథులుగా ప్రముఖ జాతీయ అంబేద్కరిస్ట్ దిగంబర్రాష్ట్ర నాయకులు రాజశేఖర్, ప్రముఖ వైద్యులు డాక్టర్ గోపీనాథ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జె బి శౌరి,సింగరేణి ఏజీఎం గోనె శ్రీకాంత్, మాల మహానాడు జిల్లా నాయకులు తుంపురి శివ, ఆర్ దేవయ్య, గుడివాడ రాము, ప్రముఖ బుద్ధిష్ట్ యోగ మాస్టర్ కొచ్చర్ల కమలారాణి,మాల మహానాడు మహిళా జిల్లా అధ్యక్షురాలు బడికల పుష్పలత , ప్రధాన కార్యదర్శి కల్పన,జిల్లా మహిళా సంక్షేమ అధికారిని స్వర్ణలత లేనిన, పాల్వంచ మాల మహానాడు నాయకులు కాల్వ దేవదాస్, అంబేద్కర్, మహేష్, స్థానిక దళిత సంఘాల నాయకులు మోదుగు ప్రభాకర్ మోదుగు జోగారావు,స్థానిక మాల మహానాడు నాయకులు ప్రభాకర్ రామారావు, ఇల్లంగి తిరుపతి, ప్రతాప్, కమలాకర్, వెంకటేశ్వర్లు స్థానిక పోలీసు అధికారులు, ప్రజా ప్రతినిధులు,పాత్రికేయ సోదరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి వినతులు త్వరితగతిన పరిష్కరించాలి





**-వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**

**వరంగల్ ప్రతినిధి, 3 ఫిబ్రవరి,తరంగాలు:** ప్రజావాణి లో స్వీకరించిన వినతులను త్వరితగతిన పరిష్కరించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డిఆర్ఓ విజయలక్ష్మి వరంగల్ ,నర్సంపేట ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి ఉమారాణి లు,డిఆర్డిఓ కౌసల్య దేవి,జెడ్పీ సీఈవో రామ్ రెడ్డి,హౌసింగ్ పీడీ గణపతి లతో కలిసి ప్రజల నుండి సమస్యలపై ఫిర్యాదులను స్వీకరించారు.సోమవారం నిర్వహించిన ప్రజావాణి లో మొత్తం దరఖాస్తులు (103) రాగా, వాటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ ప్రజల సమస్యలను మానవతా దృక్పథంతో పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అందులో భూ సంబంధిత సమస్యలపై 34, కలెక్టరేట్ 16,డిఆర్డిఓ- 4, జిడబ్ల్యూఎంసి - 7,పోలీసు శాఖ-7,ధరఖాస్తులు,వివిధ శాఖలకు సంబంధించిన సమస్యల పైన దరఖాస్తులు స్వీకరించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు పరిష్కరించలేని దరఖాస్తులను ఆయా దరకాస్తుదారునికి స్పష్టంగా తెలియపరచాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. దరఖాస్తులు పెండింగ్లో ఉన్న దరఖాస్తులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు.సీఎం ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరించి సంబంధిత శాఖల వారీగా పెండింగ్లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సదరం స్లాట్ ల కోసం మీ సేవా సెంటర్ లలో బుక్ చేసుకోవాలి.

**-జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మధుసూదన్ రాజు.**

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 03 (తరంగాలు)** మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం జిల్లా లో దివ్యాంగులకు వైకల్య పరీక్షలను సదరం క్యాంపు ల ద్వారా నిర్వహించి అర్హత గల వారికి సదరం సర్టిఫికెట్ లను ఇచ్చుటకు గాను ఫిబ్రవరి-2025 మాసంలో జరిగే సదరం క్యాంపులను రేపు అనగా 04.2.2025 నాడు మద్యాహ్నం 12:00 గంటలకు అన్ని మీ సేవ సెంటర్లలో స్లాట్లు ప్రారంభమగును. కావున సంబంధిత వారు స్లాట్ బుక్ చేసుకొని వారికి వచ్చిన తేదీన సదరం క్యాంపు జరిగే గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ మహబూబాబాద్ లో హాజరు కాగలరని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మధుసూదన్ రాజు ఒక ప్రకటనలో తెలిపారు.

# ఎల్లంల మణేమ్మ చిత్ర పటానికి పూవమాల వేసి శ్రద్ధాంజలి ఘటించిన కాంగ్రెసు నాయకులు



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 03(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం చామాపూర్ గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎల్లంల సంజీవ రెడ్డి మాతృమూర్తి ఏల్లంల మణెమ్మ స్వర్గస్తులయ్యారు. ఇట్టి విషయం తెలిసిన వెంటనే ఆత్మకూరు(ఎం)మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి అధ్యర్యంలో ఎల్లంల సంజీవ రెడ్డిని పరామర్శించి,ఎల్లంల మణెమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు గౌడ్,ప్రధాన కార్యదర్శి కందడి అనంతరెడ్డి, బిసి సెల్ అధ్యక్షులు కట్టేకోల హనుమంతు గౌడ్,ఓబీసీ సెల్ అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య గౌడ్, ఆత్మకూరు(ఎం)గ్రామ పంచాయతీ తాజామాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్, మండల నాయకులు తండ శ్రీశైలం గౌడ్, ఆత్మకూరు(ఎం)పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేష్ గౌడ్, నాయకులు దొంతర బోయిన భాస్కర్ ముదిరాజ్ పాల్గొన్నారు.

# తొమ్మిది మంది ప్రొబేషనరీ ఎస్సైలకు పోస్టింగ్

**ఖమ్మం సిపి సునీల్ దత్**



**ఖమ్మం జిల్లా/బ్యూరో జనవరి 3(తరంగాలు) ఖమ్మం :** తొమ్మిది మంది ప్రొబేషనరీ సబ్ ఇన్స్పెక్టర్లకు (సివిల్) ఐదు నెలల శిక్షణలో భాగంగా వివిధ పోలీస్ స్టేషన్లను కేటాయిస్తూ.. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఉత్తర్వులు జారీ చేశారు.ఇటీవల ట్రైనీ ఎస్సైలుగా శిక్షణ పూర్తి చేసుకొని ఖమ్మం పోలీస్ కమిషనరేట్ కు రిపోర్ట్ చేశారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ శుభాకాంక్షలు తెలిపారు.అప్పగించిన శాఖపరమైన భాధ్యతలు సక్రమంగా నిర్వహించాలని అకాంక్షించారు.బదావత్ హరి కృష్ణ ఖమ్మం రూరల్,మెడమ్ తేజస్వర్ రెడ్డి రఘునాథపాలెం,గడ్డాల అశోక్ కుమార్ సత్తుపల్లి,రామాకృష్ణ పోడిలి ఖమ్మం వన్ టౌన్,వెంపతి పవన్ వైరా, కొండా సురేష్ ఖమ్మం త్రీ టౌన్,భనోతు వెంకటేష్ తల్లాడ, వానంపల్లి రమేష్ ఖమ్మం టూ టౌన్,సైని నావితా ఖానాపురం హావేలి, సిపి సునీల్ దత్ ట్రైన్ ఎస్సైలుగా పోస్టింగ్ ఎలా చేశారు.

# పాస్ బుక్కులు ఇయ్యాలని వాటర్ ట్యాంక్ ఎక్కి నిరసన

**-ఏడేండ్లుగా రైతులు ఎదురుచూపులు**

**-ఎమ్మార్వో ఆఫీస్ ముందు రైతుల ఆందోళన**



**కేసముద్రం, ఫిబ్రవరి 3, (తరంగాలు)** కేసముద్రం ఎంజాయిమెంట్ సర్వే ప్రకారం మా భూములకు పట్టాలు ఇవ్వండి.. ప్రభుత్వాలు మారిన మా సమస్య పరిష్కరం దొరకడం లేదు' అంటూ మహబూ బాబాద్ జిల్లా కేసముద్రం మండలం నారాయ ణపురం గ్రామ రైతులు సోమవారం కేసముద్రం తహ శీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిం చారు. కొంతమంది రైతులు వాటర్ ట్యాంక్ సైతం ఎక్కి తమ భూములకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇచ్చేంతవరకు వాటర్ ట్యాంక్ దిగేది లేదని పెట్రోల్ బాటిల్లతో సహా నిరసన వ్యక్తం చేశారు. గత ఏడేండ్ల నుంచి ఆఫీసుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నామన్నారు. ప్రభుత్వం రైతులకు అందించే రైతు భరోసా, రైతు బీమా, రుణమాఫీ అందట్లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారిన మా తిప్పలు తప్పట్లేదని సమస్య ఎవరు పరిష్కరిస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఘటన స్థలానికి స్థానిక ఎమ్మార్వో దామోదర్ చేరుకొని వాటర్ ట్యాంక్ పైకి ఎక్కి నిరసన తెలుపుతున్న రైతులకు తహసిల్దార్ వారికి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇవ్వగా శాంతించిన రైతులు ఎట్టకేలకు వాటర్ ట్యాంక్ కిందికి దిగగానే అధికారులు అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## ఆర్టీసీ కార్గో సేవలపై
# అవగాహన ర్యాలీ





**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో ఫిబ్రవరి 3(తరంగాలు):** కొత్తగూడెం పట్టణంలో కార్గో లాజిస్టిక్స్ ఏటీఎం రామారావు ఆధ్వర్యంలో సోమవారం ఖమ్మం రీజియన్ మార్కెటింగ్ టీంతో కార్గో సేవలు పైన అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి షాప్ కు వెళ్లి కార్గో సేవల వివరిస్తూ వారికి హోమ్ డెలివరీ పాంప్లెట్లను పంచుతూ ఆటో ద్వారా విస్తృతంగా ప్రచారం చేశారు. అనంతరం కార్గోలాజిస్టిక్స్ ఏటీఎం రామారావు మాట్లాడుతూ పట్టణ పరిసర గ్రామాల ప్రజలు ఆర్టీసీ కార్గో లాజిస్టిక్స్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. హైదరాబాదులో హోమ్ డెలివరీ సదుపాయం ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. ప్రతి ఒక్కరూ హైదరాబాదులో ఉంటున్న తమ పిల్లలకు బంధువులకు ఉద్యోగస్తులకు పిండి వంటకాలు బియ్యం ఎలక్ట్రానిక్ మందులు తదితర పార్సల్స్ బుక్ చేసుకుని నేరుగా ఇంటి వద్దనే తీసుకుని అవకాశం కల్పించడం జరిగిందన్నారు. లాజిస్టిక్ సేవలను అందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.కస్టమర్స్ ఆదరణ చాలా బాగుంది.... డిప్యూటీఆర్ ఎం(ఆపరేషన్) జీవన్ పవిత్ర మాట్లాడుతూ 2020 సంవత్సరంలో చిన్న ప్రయత్నంగా ప్రారంభమైన కార్గో సేవలు వినియోగదారుల ఆదరణతో అభివృద్ధి జరిగిందన్నారు. మెరుగైన సేవలు అందిస్తూ దినదినాభివృద్ధి చెందుతూ వస్తుందన్నారు. ఖమ్మం రీజియన్ వ్యాప్తంగా మరిన్ని పాయింట్స్ ఏర్పాటు చేసి మరింత మెరుగైన సేవలు వినియోగదారులకు అందించాలని ఆలోచన చేస్తున్నమని చెప్పారు. కొత్తగూడెం జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు. అనంతరం కొత్తగూడెం పట్టణం నుండి ఎక్కువ మొత్తంలో పార్సెల్ బుక్ చేసిన కస్టమర్లను గుర్తించి వారికి సన్మాన కార్యక్రమం చేపట్టడం జరిగింది.

## సొసైటీల ద్వారా ఇళ్ల స్థలాల కేటాయింపు కుదరదు

-సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యం ఏవిధంగా ఇవ్వవచ్చో నిపుణుల ద్వారా చర్చ

-ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిశాక ప్రక్రియ వేగవంతం

-జర్నలిస్టులతో అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి



**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 3(తరంగాలు)**

ఖమ్మం: సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ఎటువంటి సొసైటీల ద్వారానైనా ఇళ్ల స్థలాలు ఇవ్వడం కుదరదని అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.ఏ విధంగా ఇవ్వవచ్చు అనే అంశాన్ని ప్రభుత్వ,ప్రభుత్వేతర నిపుణుల ద్వారా చర్చించి ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిశాక అన్ని విషయాలు వెల్లడిస్తామన్నారు. ఖమ్మంలోని క్యాంప్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ ను జర్నలిస్టుల బృందం సోమవారం కలిసింది.ఈ క్రమంలో నిపుణులతో ప్రాథమికంగా చర్చించారు.కోడ్ ముగిశాక వేగంగా ఇళ్ల స్థలాల ప్రక్రియ చేపడుతామని స్పష్టం చేశారు.ఇండ్ల స్థలాల అంశంలో ఖమ్మం అదనపు కలెక్టర్ ను కలిసిన వారిలో బ్యూరో ఇన్ చార్జీలు సయ్యద్ ఖదీర్,దువ్వా సాగర్,కొత్తపల్లి శ్రీనివాస రెడ్డి,కూరాకుల గోపి,ఆవుల శ్రీనివాస్,కొత్త యాకేష్,రిపోర్టర్లు గరిడేపల్లి వెంకటేశ్వర్లు,షేక్.సుభాన్ తదితరులు ఉన్నారు.

## గ్రామాలలో గుడుంబాను
# బెల్ట్ షాపులను అరికట్టాలి

**నల్లబెల్లి /ఫిబ్రవరి 3 తరంగాలు**

ఎక్సైజ్ శాఖ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ వరంగల్ గారికి వినతి పత్రం ద్వారా అక్రమంగా నడుపుతున్న గుడుంబా నాటు సారా బెల్ట్ షాపులను నడుపుతున్న యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ వరంగల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు గడ్డం సుభద్ర , అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు వరంగల్ జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటర్ కమిటీ మెంబర్ పాలకుర్తి విజయ్ కుమార్ ఈరోజు వరంగల్ జిల్లా ఎక్సైజ్ శాఖ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి సంయుక్తంగా కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగినది వరంగల్ జిల్లాలోని నర్సంపేట డివిజన్లో ఆరు మండలాల్లో నల్లబెల్లి, దుగ్గొండి, నర్సంపేట, చెన్నారావుపేట, నెక్కొండ, ఖానాపూర్ మండలాలలో చాలా కాలం నుండి అక్రమంగా నడుపుతున్న గుడుంబా నాటు సారా బెల్ట్ షాపుల యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆ షాపులను రద్దు పరచాలని ఈ మండలాల్లో రోజురోజుకు నాటు సారా గుడుంబా విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నడుపుతున్నారు అక్రమంగా గుడుంబా నాటు సారా తయారు చేస్తున్నారు గ్రామాలలో



గుడుంబా ఏరులై పారుతుంది యువత మద్యానికి బానిసలై వారి జీవితాలు వారే నాశనం చేసుకుంటున్నారు దీంతో తల్లిదండ్రులు కూలినాలు చేసుకొని జీవించే మధ్య తరగతి కుటుంబాలకు చెందినవారు ఆర్థికంగా నష్టపోతున్నారు ముఖ్యంగా యువత మద్యానికి బానిసై మత్తులో మహిళలపై లాంగిక వేధింపులు అత్యాచారాలు హత్యలుకు తెగబడుతున్నారు మత్తులో చిత్తయి మైనర్ బాలికలపై అత్యాచారాలు చైన్ స్నాకింగ్ కు పాల్పడుతున్నారు ముఖ్యంగా సమాజానికి పట్టుకొమ్మలైన యువత పూర్తిగా చెడు మార్గంలో ప్రయాణిస్తున్నారు వీరి ఆగడాలను అరికట్టుటకు పలుమార్లు ఎక్సైజ్ శాఖ పోలీసులకు పోలీస్ అధికారులకు విజ్ఞప్తులు చెప్పినప్పటికీ బెల్ట్ షాపులు గుడుంబా నాటు సార యజమానులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల 24 గంటలు బెల్ట్ షాపులు నడుపుతున్నారు వరంగల్ జిల్లా ఎక్సైజ్ శాఖ సూపర్డెంట్ ఆఫ్ వరంగల్ గారికి వినతి పత్రం ద్వారా సమసమాజాన్ని దృష్టిలో ఉంచుకొని బెల్ట్ షాపు యజమానులపై గుడుంబా నాటసార అమ్మే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుని ప్రజలను యువతను చెడు మార్గంలోకి వెళ్లకుండా కాపాడాలని అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ వరంగల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు గడ్డం సుభద్ర , అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు వరంగల్ జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటర్ కమిటీ మెంబర్ పాలకుర్తి విజయ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేస్తూ పై విధంగా మాట్లాడారు

# ఐ డోంట్ కేర్ అంటున్న వైద్యాధికారి.!





-నెలలో కనీసం ఒక్కరోజు కూడా ఆ దవాఖానలో కనిపించని ఆ వైద్యాధికారి.!

-ఆ దవాఖానాకు ఎవ్వరు వెళ్ళిన క్షణాల్లో ఆ అధికారికి సమాచారం ఇస్తున్నా నర్సు,చిత్ర గుప్తులు.






**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 03 (తరంగాలు)**

ఆ అధికారి సంవత్సరం నుండి కింది స్థాయి నుండి పై స్థాయి అధికారుల వరకు ప్రతినెల మామూలు ఇస్తున్నట్టు సమాచారం ఆ వైద్యాధికారి కోసం పడిగాపులు కాసి అధికారి ఎక్కడున్నారని తెలుసుకునే ప్రయత్నం చేసిన మీడియా వారిని నా ప్రైవేట్ దవాఖానకు రండి మాట్లాడుకుందాం అన్నట్లు సమాచారం. ప్రతి నెల ఉన్నతాధికారులకు మెయింటెనెన్స్ కింద కొంత అమౌంట్ పంపిస్తున్నట్లు ధీమాగా తెలిపినట్లు సమాచారం.నా భార్య ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో వైద్యురాలు అంతా నా ఇష్టం నా భార్యకు తెలిసిన ఉన్నతాధికారులతో మేనేజ్ చేసుకుంటామని తెలిపినట్లు సమాచారం.నాకు మా మామగారికి రాజకీయ నాయకులంతా తెలుసు వారికి మేం చెప్పిందే వేదం మీరు ఏం చేయలేరు అధికారులందరినీ మేనేజ్ చేసుకుంటామని అన్నట్టు సమాచారం.మా మామ రియల్ ఎస్టేట్ వ్యాపారి సమాజంలో పలుకుబడి ఉన్న వ్యక్తి మీరు ఏం చేసుకుంటారో చేసుకోండి నేను దవాఖానకు ఇలాగే వచ్చి వెళుతుంటాను అన్నట్లు సమాచారం.మాకు మీడియా వారు తెలుసు వారికి ప్రతీ నెల నెల మామూళ్లు ఇస్తానని అన్నట్లు సమాచారం.వైద్యో నారాయణ హరి అంటారు పెద్దలు కానీ అందుకు భిన్నంగా ఈ ప్రభుత్వ ఉద్యోగ వైద్యాధికారిగా ప్రజల పన్నుల రూపంలో వస్తున్న సొమ్మును మాత్రం జీతం గా తింటాను కానీ నేను మాత్రం ప్రజలకు మాత్రం సేవ చేయనంటున్న అధికారి.మహబూబాబాద్ జిల్లా మహబూబాబాద్ మండలం మల్యాల గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్యాధికారి గా విధులు నిర్వహిస్తున్న అధికారి విధుల్లో చేరిన నాటి నుండి నేటి వరకు నా కింది స్థాయి ఉద్యోగులను నేను వారు డ్యూటీలోకి రాకున్నా హాజరు శాతం కల్పిస్తున్నా,జిల్లా కలెక్టర్,జిల్లా వైద్యాధికారులు సైతం నన్ను ఏం చేయలేరని,ఎవ్వరినీ ఎలా మేనేజ్ చేసుకోవాలో నాకు తెలుసు నేను మాత్రం ప్రజలకు అందుబాటులో ఉండలేను నా ప్రవేట్ దవాఖానా నే నాకు ముఖ్యం నా భార్య గైనకాలజీ,నేను చిన్న పిల్లల వైద్య నిపుణులు నాకు నా ఆస్పత్రిలో ఉన్న పేషెంట్లే నాకు ముఖ్యం తప్ప ఈ ప్రభుత్వ దావఖానాలో పరిచయాలు పెంచుకుందామని వచ్చాను తప్ప నాకు ప్రైవేటు ఆసుపత్రి ముఖ్యమని కొంతమంది పేషెంట్లతో అన్నట్లు సమాచారం.ఏ రోజు వెళ్లినా కూడా ఈ దావఖనలో ఆ వైద్యాధికారి మచ్చుకైనా పేషంట్లకు కనిపించిన దాఖలాలే లేవు.చుట్టుపక్క గ్రామాల,తండాల ప్రజలు ప్రతి నెలకు ఒకసారైనా బిపి షుగర్ ఉన్న పేషెంట్లు వచ్చి డాక్టర్ తో చూపించుకొని మందులు తీసుకుందామని వస్తే నర్సులు తప్ప వైద్యాధికారి కనిపించిన దాఖలాలే శూన్యమని ప్రజలు అంటున్నారు.ఆ దావఖానకు ఎవరైనా కొంచెం అఫీషియల్ వాళ్ళు వెళ్లినప్పుడు అక్కడ ఉన్న సిబ్బంది గమనించి వెంటనే సారు ఇప్పుడే బయటికి వెళ్లారు.వెంటనే వస్తారని ఫోన్ల ద్వారా సమాచారం అందిస్తున్నట్లు సమాచారం.ఆగ మేఘాల మీద ఆసుపత్రికి వస్తున్నట్లు సమాచారం.ఇంత జరుగుతున్న జిల్లా కలెక్టర్,జిల్లా వైద్యాధికారులు ప్రజల సొమ్ముతో వస్తున్న జీతాలను తీసుకొని ప్రభుత్వానికి వెన్నుపోటు పొడుస్తున్న ఇలాంటి అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# కే జి బి వి గురుకులంలో మెడికల్ క్యాంప్

**కేసముద్రం, ఫిబ్రవరి 3, (తరంగాలు)**

సోమవారం కే జి బి వి ఆశ్రమ పాఠశాలలో తిమ్మంపేట మెడికల్ క్యాంపు నిర్వహించగా రెండు రోజులా ముందు విద్యార్థినిలు అనారోగ్యానికి గురి అయిన విద్యార్థినులలను మహబూబాబాద్ జిల్లా దావకానకు తరలించిన ఘటన జరగగా ఒకరికి కిడ్నీ ప్రాబ్లం మరొకరికి పిసిఒడి ప్రాబ్లం అస్తమా, స్టమక్ పెయిన్ తో జిల్లా ఆస్పత్రిలో చికిత్స తీసుకొని.డిశ్చార్జ్ కావడం జరిగింది.ఇస్లావత్ అనూ , గూగుల్లోత్ సిరి, మాలోత్ అంజలి, జెల్లె అఖిల దీనికి సంబంధించిన సమాచారం తెలుసుకొని సంబంధిత వైద్య ఆరోగ్య సిబ్బంది హాస్టల్కు వెళ్లి సందర్శించగా ఇలాంటి ఫుడ్ పాయిజన్ కాలేదని నిర్ధారించుకొని క్యాంపు నిర్వహించడం జరిగింది. ఆదివారము




మరియు సోమవారం కేజీబీవీ గురుకులంలో మెడికల్ క్యాంపు నిర్వహించగా పిల్లల అందరి ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉంది పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించిన అనంతరం వారికి వ్యక్తిగత ఆరోగ్యం గురించి పరిసరాల పరిశుభ్రత గురించి పిల్లలకు వివరించడం జరిగింది. అలాగే వంటగదిని కూడా సందర్శించి వంట చేసే సిబ్బందికి తగు జాగ్రత్తలు వివరించడం జరిగింది. సోమవారం నిర్వహించిన ఈ క్యాంపులోఎం ఎల్ పి హెచ్ ప్రవీణ్, ఎంపీ హెచ్ ఈ ఓ బిక్షపతి, ప్రిన్సిపాల్ ఎం పి హెచ్ ఎస్ కృష్ణకుమారి, ఎం పి హెచ్ ఏ శ్రీనివాస్ , ఏఎన్ఎం ఆశాలు కేజీ బీవీ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# పట్టణాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దాలి

**-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ**
**-ప్రతిరోజు రోడ్లను శుభ్రం చేయడం,చెత్త సేకరణ పక్కాగా జరగాలి**
**-ప్రాధాన్యత క్రమంలో ప్రతిపాదించిన అభివృద్ధి పనులను పూర్తి చేయాలి**
**-సతుపల్లి,మధిర,వైరా పట్టణాల మునిసిపాలిటీల పని తీరుపై సమీక్ష**




**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 3(తరంగాలు) ఖమ్మం :** జిల్లాలోని పట్టణాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ అధికారులకు సూచించారు.సోమవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్,కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో సతుపల్లి,మధిర,వైరా పట్టణాల మున్సిపాలిటీల పని తీరుపై అధికారులతో సమీక్షించారు.మున్సిపాలిటీలలో ఆస్తి పన్నుల వసూలు,చేపట్టిన అభివృద్ధి పనులు,పచ్చదనం,త్రాగునీటి సరఫరా,పారిశుధ్య నిర్వహణ, టౌన్ ప్లానింగ్ వంటి పలు విభాగాలపై అదనపు కలెక్టర్ వివరాలను తెలుసుకొని పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ...పట్టణంలో పారిశుధ్య నిర్వహణపై అధిక ప్రాధాన్యత కల్పించాలని,రోడ్లను శుభ్రంగా ఉంచాలని,రోడ్లపై ఎక్కడ చెత్తా చెదారం,ప్లాస్టిక్ ఉండడానికి వీలు లేదని అన్నారు.పట్టణంలోని ప్రతి వార్డుకు చెత్త నిర్వహణ కోసం ప్రత్యేక ప్రణాళిక తయారు చేసుకోవాలని,అక్కడ అవసరాలకు అనుగుణంగా సిబ్బంది,అవసరమైన వాహనాలు, యంత్రాలు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. పట్టణంలో ప్రతి రోజు చెత్త సేకరణ జరగాలని,చెత్త సేకరణ కోసం కాలనీలను విభజించుకొని,ఎక్కడ ఏ సమయంలో సేకరిస్తామో నిర్దిష్టమైన వివరాలు అందుబాటులో ఉండాలని అన్నారు.రోజు రోడ్లను శుభ్రం చేయాలని,పారిశుధ్య సిబ్బంది పూర్తి స్థాయిలో విధులకు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, వారి పని తీరును ప్రతి రోజు పర్యవేక్షించాలని అదనపు కలెక్టర్ తెలిపారు.చెత్త వాహనాలకు జిపిఎస్ ట్రాకర్ ఏర్పాటు చేసి వాటి కదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, పట్టణాలలో ప్రజల కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ప్రజల ఫిర్యాదులను వేగవంతంగా పరిష్కరించే విధంగా వ్యవస్థ సిద్ధం చేసుకోవాలని అన్నారు. మున్సిపాలిటీలో ఆస్తి పన్నుల వసూలు సమీక్షించుకొని వంద శాతం పన్ను వసూలు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.ప్రతి మున్సిపాలిటీలో ఇప్పటివరకు ఎంత పన్ను వసూలు జరిగింది,గత సంవత్సరం కంటే పెరిగిందా తగ్గిందా,పెండింగ్ ఉండటానికి గల కారణాలు,వాటి వసూళ్లకు చేపట్టే చర్యల గురించి చర్చించి అదనపు కలెక్టర్ పలు సూచనలు చేశారు.మున్సిపాలిటీ లలో చేపట్టిన రోడ్డు విస్తరణ ,డ్రైయిన్ల నిర్మాణం, జంక్షన్ ల అభివృద్ధి వంటి అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. మున్సిపాలిటీలో మిషన్ భగీరథ త్రాగునీటి సరఫరాకు సంబంధించి సరఫరాలో ఉన్న సమస్యలను ముందుగా గుర్తించి రాబోయే వేసవికి ఎటువంటి ఇబ్బందులు రాకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో వైరా, సత్తుపల్లి,మధిర మునిసిపల్ కమిషనర్ లు వేణు,సంపత్ కుమార్, నర్సింహ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మా పట్టా భూములకు-పట్టాలివ్వండి -ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.

**-గత ఏడు సంవత్సరాలుగా పట్టాల కోసం రైతుల ఎదురుచూపులు.**
**-పట్టించుకోని జిల్లా కలెక్టర్,తహసిల్దార్.**
**-రైతులకు ప్రభుత్వం నుండి దక్కని -భరోసా -రైతు బీమా రుణమాఫీ.**





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 03 (తరంగాలు)** మహబూబాబాద్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయము భవనంలో రైతుల ఆందోళన కేసముద్రం మండలం నారాయణపురం గ్రామ రైతులకు పట్టా పాస్ బుక్ లు ఇవ్వాలంటూ బైటాయింపు కలెక్టర్ ను ఎప్పుడు అడిగిన రోజు రేపు రేపు అని చెప్ప బట్టి ఏడు సంవత్సరాలు దాటిందని పట్టాలు ఇవ్వకకుండా దాటవేయడంతో ఈ రోజు కలెక్టర్ పట్టాల పంపిణీ గూర్చి ఏదో ఒక సమాదానం చెప్పలంటూ బిష్మించుకని నిరసన తెలపడంతో భారీ పోలీసుల మోహరించి రైతులను సముదాయించి అదనపు కలెక్టర్ రెవిన్యూ వీర బ్రహ్మచారికి వినత పత్రం అందించారు,రైతులకు అక్కడ సరైన సమాధానం దొరకకపోవడంతో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ను రైతులను తమ వినతిపత్రం అందించగా నేను వెంటనే కమిటీని వేసి సమస్యను పరిష్కరిస్తారని హామీ ఇచ్చిన రైతులకు తెలిపారు.మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం నారాయణపురం రైతులకు ఎంజాయ్ మెంట్ సర్వే ప్రకారం 'ధరణి'లో పట్టాదారు పాస్పుస్తకాలు ఇప్పించాలని నారాయణపురం గ్రామంలో రైతులు 60ఏళ్లుగా సాగు చేస్తున్న వ్యవసాయ భూములను కొత్త రెవెన్యూ గ్రామంగా 31, మే, 2018లో ఏర్పడిన సమయంలో భూ రికార్డుల ప్రక్షాళనలో 43 సర్వే నెంబరులో మొత్తం 1827 ఎకరాలు ఉండగా అందులో 222 ఎకరాలు పట్టాభూమిని మరియు 1605 ఎకరాల భూమి రిజర్వు ఫారెస్ట్ పేర్కొంటూ అప్పటి రైతుల పట్టాలను రద్దు చేశారు.9, ఫిబ్రవరి,2021నాడు అటవీశాఖ మా భూములకు క్లియరెన్స్ ఇచ్చారు.2021, జూన్లో గత ముఖ్యమంత్రి కేసీఆర్ గారి ఆదేశాలతో సర్వే నెంబర్లు 145 నుండి 185 వరకు ఉన్న 1639 ఎకరా భూముల్లో ఎంజాయిమెంట్ సర్వేను నిర్వహించగా 9, జూన్, 2021 మరియు 18, ఆగష్టు, 2021నాడు జిల్లా కలెక్టరు నారాయణపురాన్ని 'ధరణి'లో చేర్చాలని సీసీఎల్ఎకు లేఖలు రాసినప్పటికీ స్పందించకపోతే నారాయణపురం రైతులందరూ 13, ఏప్రిల్, 2022న ధరణిలో మా గ్రామాన్ని చేర్చాలని నిరవదిక రిలే నిరాహార దీక్షలు చేపట్టాము. మిగిలిన సుమారు 1000 ఎకరాల్లోని 700 మంది రైతులకు ఎంజాయిమెంట్ సర్వే ప్రకారం పట్టాదారు పాస్పుస్తకాలు రావాల్సి ఉంటే ఇటీవలె రాష్ట్ర సచివాలయం ముట్టడికి నారాయణపురం రైతులు వెళ్లగా రెవెన్యూ శాఖ పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పందించి రైతు పేరు, తండ్రి పేరు 'అడవి'గా నమోదు చేసిన వివరాలను జీవో నెంబర్ 94ను జారీ చేసి తొలగింపజేశారు. దీంతో శేత్వార్ తగ్గి పట్టాపాస్పుస్తకాలు జారీ చేసేందుకు అవకాశం ఏర్పడింది. ఇటీవలె అసెంబ్లీలో నారాయణపురం భూ సమస్యను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రస్తావిస్తూ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. నెలలు గడుస్తున్నప్పటికీ జారీ చేసే అవకాశం కం ఉన్నప్పటికీ సీసీ ఎల్డీ కమీషనర్, పిన్సిపల్ సెక్రటరీ మరియు జిల్లా కలెక్టర్ ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదు.సర్వే నెంబర్లు 116, 117, 151 నుండి 153 మరియు 155 నుండి 164,167లలో 185 ఎకరాలు ఆటవీశాఖ క్లియరెన్స్ ఇచ్చినారు.వీటిని ఎంజాయ్ మెంట్ సర్వే చేయాల్సిఉంది. ఇట్టి సర్వేను కూడా చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు.గతంలో ఎంజాయ్ మెంట్ సర్వే చేసిన 1639 ఎకరాల్లో 700 ఎకరాలకు పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ అయ్యాయి కానీ మిగతా 939 ఎకరాల్లో మరియు సర్వే చేయని 185 ఎకరాలు మొత్తం 1124 ఎకరాల్లో రైతులకు పట్టాలు రాలేదు.దీని వల్ల రైతులు ఏడు సంవత్సరాలుగా పట్టాపాస్పుస్తకాలు జారీ చేయడంలో జాప్యం చేయడంవల్ల ఈసారితో కలిపి 12 సార్లు రైతుబంధు రూ.15కోట్లు నష్టపోయాం. 2018 నుండి 50 మందికి రైతుభీమా, పీఎం కిసాన్ యోజన రుణమాఫీ, తదితర పథకాలు దక్కకుండా తీవ్రంగా నష్టపోయాము. గ్రీన్ఫీల్డ్ నేషనల్ హై వే నిర్మాణంలో 35 మంది రైతులకు చెందిన భూములు కోల్పోతుండగా పట్టాదారు పాస్పుస్తకాలు లేకపోవడంతో అట్టి రైతులు పరిహారం పొందేందుకు అవకాశం లేకుండా పోయింది. ఇప్పటికైనా తమరు ప్రత్యేక చొరవ తీసుకొని ఎంజాయ్మెంట్ సర్వే నివేదిక ప్రకారం పట్టాదారు పాస్పుస్తకాలు జారీ చేసి, రైతుబంధు, రైతు భీమా పథకాలను వర్తింపజేయాలని నారాయణపురం రైతులు జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమంలో గుగులోత్ లక్ పతి,గూగులోత్ లచ్చు,గుగులోత్ జాదు, గుగులోత్ శంకర్, కృష్ణారెడ్డి,జాటోత్ వెంకన్న, గుగులోత్ కిషన్, ధారవత్ రంజిత్, గుగులోత్ బాలాజీ,గుగులోత్ వెంకన్న, జాటోత్ సురేష్ తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎఫ్ సి ఐ కార్మికులకు యూనిఫాం దుస్తులు ఇవ్వాలి



**కేసముద్రం, ఫిబ్రవరి 3, (తరంగాలు)** భారత ఆహార సంస్థ (ఎఫ్ సి ఐ) లో పనిచేస్తున్న హమాలీ,కూలి కార్మికులకు యూనిఫాం దుస్తులు ఇవ్వాలని ఏఐటీయూసీ మండల కార్యదర్శి మంద భాస్కర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఎఫ్ సి ఐ హమాలి, కూలి కార్మికులకు లైసెన్సులు మరియు యూనిఫాం దుస్తులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ అనుబంధ ఎఫ్ సి ఐ హమాలి వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి కి మెమోరండం ఇవ్వనైనది. ఈ సందర్భంగా మంద భాస్కర్ మాట్లాడుతూ దాదాపు 30 సంవత్సరాల క్రితం నుండి ఎఫ్ సి ఐ లో కార్మికులు పనిచేస్తున్నారన్నారు.ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేసే సరుకులను సకాలంలో కాంటాలు నిర్వహించి ఎగుమతులు చేయడంలో కార్మికులు కీలక పాత్ర వహించారన్నారు. వ్యవసాయ మార్కెట్లో పనిచేస్తున్న కార్మికులకు మాదిరిగానే లైసెన్సు తో పాటు సంవత్సరానికి ఒకసారి రెండు జతల యూనిఫాం దుస్తులను గతంలో ఇచ్చారన్నారు. కానీ గత సంవత్సరం క్రితం నుంచి ఈ హమాలి, కూలి కార్మికులకు లైసెన్సులు ఇవ్వకుండా దీనితోపాటు యూనిఫాం దుస్తులు ఇవ్వకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారన్నారు.కార్మికుల పట్ల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం మరియు అధికారులు స్పందించి కార్మికులకు లైసెన్స్ తో పాటు యూనిఫాం దుస్తులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వడ్డెబోయినలక్ష్మీ నరసయ్య,రాజబోయిన శ్రీను, నరాల యాకయ్య, బానోత్ రాజు, మంచాల శ్రీను, కాసు సతీష్, ధర్మారపు నగేష్, గణేష్, బానోత్ రమేష్, తాటికాయల యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# లక్ష డప్పులు వెయ్యి గొంతుల సభకు మాదిగలు కదిలిరావాలి

**సింగర్ అండ్ రచయిత మిట్టపల్లి సురేందర్**



**తొర్రూర్ ఫిబ్రవరి 3 తరంగాలు** లక్షడప్పులు వెయ్యి గొంతుల కార్యక్రమానికి మాదిగలంత డప్పులు వేసుకొని తరలి రావాలని సింగర్ అండ్ రచయిత మిట్టపల్లి సురేందర్ అన్నారు. మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఫిబ్రవరి 07 ఎల్.బి స్టేడియంలో జరిగే మాదిగల హక్కుల కోసం కొట్లడమని ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం పాలకుర్తి నియోజకవర్గం తొర్రూర్ పట్టణ కేంద్రంలో తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది అనంతరం మిట్టపల్లి సురేందర్ మాట్లాడుతూ... మాదిగ జాతి ఆవేదన ప్రపంచానికి వినిపించేలా ప్రతి ఒక మాదిగ బిడ్డ డప్పును తీసుకొని ధ్వని వినిపిస్తామని అన్నారు.నువ్వు మాదిగవైతే చంకలో డప్పు పెట్టుకొని మాదిగ జాతి కోసం కట్టిన భాగ్యనగరానికి డప్పుకు పట్టం కట్టడం కోసం రమ్మని మాదిగలను కోరారు.మండే మాదిగల గుండె చప్పుడును భరతవనికే కాదు యావత్తూ ప్రపంచానికి తెలిసేలా ప్రతి మాదిగ దరువు వెయ్యలని అన్నారు.ఈ కార్యక్రమంలోపాటమ్మతో రాంబాబు మంగళపల్లి శ్రీనివాసు మాజీ జెడ్పిటిసి, గుండాల నరసయ్య, ఎం ఈ ఎఫ్ సోమారావు ఐలయ్య మాదిగ, కుంట కొమ్ము బిక్షపతి మాదిగ, రాయిశెట్టి ఉపేందర్ మాదిగ, బచ్చలి వెంకన్న మాదిగ వేల్పుల రమేష్ మాదిగ వేల్పుల వెంకన్న మాదిగ పూర్ణ రామచందర్ పంతం సురేందర్ మాదిగ వేల్పుల మహేష్ ధర్మారం నాగయ్య మాదిగ ధర్మారం మహేందర్ గద్దల శ్రీకాంత్ మంగళపల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్ బాలికలకు నీళ్ల కష్టాలు




**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 03 (తరంగాలు)** మహబూబాబాద్ జిల్లా పట్టణ కేంద్రంలోని జే ఎన్ టి యు హెచ్ బాలికల వసతి గృహంలో విద్యార్థుల నరకయాతన ఓ పక్క నీళ్ల కష్టం ఇంకోపక్క పలు సమస్యలు బయటకు చెప్పుకుందామంటే సిబ్బందితో నరకం ఎవరికి చెప్పుకోలేక నరకయాతన అనుభవిస్తున్న జేఎన్టీయూహెచ్ విద్యార్థులు బాత్రూంలోకి గొల్లలు లేవని చెప్పినా కూడా పట్టించుకోని సిబ్బంది ఎవరికి ఏ సమస్య చెప్పుకుందాం అన్న టార్గెట్ చేస్తున్న హాస్టల్ యాజమాన్యం బాలికల వసతి గృహాలలో పురుష సిబ్బంది. సమస్యలు చెప్పుకోలేక ఇబ్బంది పడుతున్న విద్యార్థులు సాయం కోసం ఎదురుచూస్తున్న బాలిక విద్యార్థులు...

# యాకుబ్ కు మెరుగైన వైద్యం అందించాలి





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 03 (తరంగాలు)**
మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఉగ్గంపల్లి మంచ్య తండాకు చెందిన యాకుబ్ నిన్న క్రిమి సంహారక మందు తాగి మహబూబాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా వారిని పరామర్శించి వారిలో మనోధైర్యన్ని నింపిన భారస జిల్లా అధ్యక్షులు మహబూబాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు కవిత మాలోత్ ఈ సందర్భంగా కవితమ్మ వైద్యులతో మాట్లాడి యాకుబ్ ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు మెరుగైన చికిత్స అందించాలని వైద్యులను కోరారు.ఏదైనా అత్యవసరం అయితే మెరుగైన వైద్యం కొరకు హైదరాబాద్ తరలించి చికిత్స అందేలా చూస్తానని యాకుబ్ కుటుంబ సబ్యులకు అభయాన్ని ఇచ్చారు యాకుబ్ ఆరోగ్య పరిస్థితిని జాగ్రత్తగా పరిశీలిస్తూ ఎప్పటికప్పుడు సమాచారం అందిచాలని వైద్యులను కోరారు..

# పకడ్బందీగా ఇంటర్ పరీక్షలను నిర్వహించాలి





**-జిల్లా రెవెన్యూ అధికారిణి పద్మజ**
**-మార్చి 5 నుంచి మార్చి 25 వరకు ఇంటర్ పరీక్షల నిర్వహణ**
**-ఇంటర్ పరీక్షల కోసం 72 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు**
**-ఇంటర్ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్ష**

**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 3(తరంగాలు) ఖమ్మం :**
జిల్లాలో ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ.పద్మజ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ లోనీ తన ఛాంబర్ లో ఇంటర్ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో జిల్లా రెవెన్యూ అధికారిణి సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారిణి మాట్లాడుతూ...మార్చి 5 నుంచి మార్చి 25 వరకు జరిగే ఇంటర్ పరీక్షల నిర్వహణకు జిల్లాలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు.పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం12.00 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని,ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 22 వరకు జరుగుతాయని తెలిపారు. జిల్లాలో ఇంటర్ పరీక్షలకు హాజరయ్యే 36660 మంది విద్యార్థుల కోసం 72 పరీక్ష కేంద్రాలను సిద్ధం చేశామని అధికారులు జిల్లా రెవెన్యూ అధికారిణి కి తెలిపారు.ఇంటర్ పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని,పరీక్షా కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని,విద్యార్థులకు పరీక్ష హాల్స్ లో త్రాగునీరు,అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించాలని అన్నారు.ప్రతి పరీక్షా కేంద్రం వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు,కనీస మందులతో పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం సకాలంలో హాజరయ్యే విధంగా ఆర్టీసీ బస్సులు నడపాలని అన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేసి,విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారిణి అన్నారు.ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు,జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా.బి.కళావతి బాయి, పోస్టల్ శాఖ నుండి ఆర్.నారాయణ,టిజి ఆర్టీసీ నుండి దినేష్ కుమార్,సాంఘీక సంక్షేమ శాఖ ఆర్సీఓ విజయలక్ష్మి,మైనారిటీ శాఖ ఆర్సీఓ వెంకట రామయ్య,విద్యా శాఖ నుండి భానుప్రకాశ్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మోడీ దిష్టిబొమ్మ దగ్ధం





**కేసముద్రం, ఫిబ్రవరి3,( తరంగాలు)**
తెలంగాణపై కేంద్ర ప్రభుత్వ విధానాన్ని,కేంద్ర బడ్జెట్ కేటాయింపులపై నిరసిస్తూ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేసముద్రంలోని అంబేద్కర్ సెంటర్లో మహధర్నా నిర్వహించడం జరిగింది.అనంతరం నాయకులు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంపై వివక్ష చూపడం సరికాదు అన్నారు.8 మంది ఎంపీలు,ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి కూడా తెలంగాణ రాష్ట్రానికి గుండు సున్నా చూపారాని,వారి పనితనానికి నిదర్శమని తెలిపారు.రాష్ట్రం నుంచి కేంద్రానికి వేల కోట్లు టాక్స్ రూపంలో కడుతున్నప్పటికీ కనీస మౌలిక సదుపాయాలు కల్పన కోసం నిధులు మంజూరు చేయకపోవడం దారుణమని విమర్శించారు.బిజెపి పాలిత రాష్ట్రాలకు,ఎన్డీఏ కూటమి పాలిత రాష్ట్రాల్లో అధిక నిధులు విడుదల చేయడం సరికాదాని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రజలు చైతన్య వంతులని బిజెపి వ్యవహారాన్ని గమనిస్తున్నారని తెలిపారు.త్వరలో జరగనున్న బిహార్ మరియు ఇతరుల రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా హాయ రాష్ట్రాలకు అధిక నిధులు ఇచ్చి పెడరల్ వ్యవస్థను అవహేళన పరిచారనీ దుయ్యబట్టారు.బిజెపి ప్రభుత్వం తీరుమారకపోతే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా హెచ్చరించారు.కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, పీసీసీ సభ్యులు దశ్రు నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి,బండారు దయాకర్,బండారు వెంకన్న, కదిరి సురేందర్, మార్కెట్ డైరెక్టర్స్ ఓలం రమేష్,ఎండి అయూబ్ ఖాన్,చింతకుంట్ల యాదగిరి,కాంగ్రెస్ నాయకులు ఎండి రఫీ ఖాన్, అల్లం గణేష్, కళ్లెం శ్రీనివాస్ రెడ్డి,బలు నాయక్,గ్రామ కమిటీ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, భులోక రెడ్డి, మిట్టగడుపుల యాకూబ్, కొండ సురేష్,గుగులోత్ రాము, గండి శ్రీనివాస్,సమ సుధాకర్ రెడ్డి, అల్లం గణేష్, కార్యకర్తలు,జిల్లా నాయకులు,మండల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు,యువజన కాంగ్రెస్, తదితరులు పాల్గొన్నారు.

## గాజులరామారంలో లండన్ కిడ్స్ ప్లే స్కూల్ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ తరంగాలు:**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం చెన్నకేశవరెడ్డి నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ లండన్ కిడ్స్ ప్లే స్కూల్ ను ప్రారంభించారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు నాలుగు గోడల తరగతి గదిలో భద్రపరిచి ఉంటుందన్నారు. విద్య ద్వారానే బంగారి భవిష్యత్తుకు బాటలు పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ సీఈఓ నరేష్ చావా, ప్రిన్సిపాల్ రోజా, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్వే ప్రకారం బీసీలకు 56% రిజర్వేషన్లు ఇవ్వాలి



**నల్లబెల్లి/ ఫిబ్రవరి 3 తరంగాలు:**
రేవంత్ రెడ్డి ప్రభుత్వం జరిపిన బీసీ కుల గణన సర్వేలో తేలిన 56.75 శాతం ప్రకారమే త్వరలో జరుగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు అమలు చేయాలనీ బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి చింతకింది కుమారస్వామి అన్నారు. నల్లబెల్లి సుమంగళి ఫంక్షన్ హాలులో ఓదెల రవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరయ్యారు,ఎన్నికల హామీ కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం 42% రిజర్వేషన్లు కల్పించాలని చాలా మంది బీసీ నేతలు, సంఘాలు అంటున్నాయనీ కానీ బీసీ కులగుణన చేసిన తర్వాత అధికారం యంత్రాంగం సర్వే నివేదిక మంత్రి వర్గం ఉపసంఘానికి నిన్న ఇచ్చిన తర్వాత అందులో 56.75 శాతం లెక్క తేలినట్టు ప్రభుత్వం అధికారికంగా విడుదల చేసిన తర్వాత కూడా 42% రిజర్వేషన్లు అమలు చేయాలనీ డిమాండ్ చేయడం సహేతుకమైనది కాదన్నారు,ఒక్క స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు అమలు చేయడంతో పాటు, రాష్ట్ర విద్యా, ఉపాధి రంగాల్లో కూడా రేవంత్ రెడ్డి ప్రభుత్వం 56.75 రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు,అంతే కాకుండా ఎంపీపీ, జిల్లా పరిషత్ చైర్మన్ లు, మున్సిపల్ కౌన్సిలర్, కార్పొరేటర్లు, మున్సిపల్ ఛైర్మన్ పదవులకు కూడా ఈ దామాషా ప్రకారమే రిజర్వేషన్లు కల్పించాలనన్నారు. అంతేకాకుండా, దేశవ్యాప్తంగా బీసీ కుల గణన ప్రకారం సకల రంగాల్లో బీసీ రిజర్వేషన్లు అమలు చేయడానికి వెంటనే కుల జనగణన చేయడానికి రాష్ట్రపతి ఉత్తర్వులను ఇప్పించాలనీ, తద్వారా పార్లమెంటులో రాజ్యాంగ సవరణ చేసి బిల్లు ఆమోదింప చేయాలనీ ఈనెల 7 నుంచి జరగబోయే తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీర్మానం చేసి కేంద్రానికి పంపాలన్నారు.ఈ సమావేశంలో బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కమిటీ సభ్యులు చీకటి ప్రకాష్,మండల కో కన్వీనర్ మేడిపల్లి రాజు గౌడ్,మండల కమిటీ సభ్యులు కోల లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ జిల్లా పోలీసు క్రీడాకారుల విజయాలు

**-3వ తెలంగాణ పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్-2025 లో పతకాలు సాధించిన పోలీస్ క్రీడాకారులను అభినంధించిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్.**



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 03 (తరంగాలు)**
కరీంనగర్లో జరిగిన 3వ తెలంగాణ పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్-2025 జనవరి 28 నుండి ఫిబ్రవరి 1 వరకు జరిగిన ఈ క్రీడా సమారోహం లొ మహబూబాబాద్ జిల్లా నుండి పాల్గొన్న క్రీడాకారులు 04-స్వర్ణం, 04-రజత మరియు 04-కాంస్యం పతకాలు సాధించారు. ఈ విజయాన్ని పురస్కరించుకుని మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఈరోజు జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ తమ ఛాంబర్ లో అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నేషనల్ లో సెలక్ట్ అయినా వారు అక్కడ కూడా ప్రతిభ కనబరచి పతకాలు సంధించాలి అని అన్నారు. క్రీడాకారుల విజయాలు పోలీస్ శాఖలో స్ఫూర్తిని పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని, క్రీడలు శారీరక మరియు మానసిక ఆరోగ్యానికి ఎంతో అవసరమని, క్రీడా స్ఫూర్తి పోలీస్ అధికారుల మధ్య ఐక్యతను పెంపొందించడంలో సహాయపడుతుందని పేర్కొన్నారు. అదనంగా, క్రీడాకారులు తమ కృషి మరియు పట్టుదలతో సాధించిన విజయాలు పోలీస్ శాఖకు గర్వకారణమని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించేందుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డిఎస్పీలు శ్రీనివాస్, విజయ్ ప్రతాప్, ఆర్.ఐలు భాస్కర్,అనిల్, ఆర్.ఎస్.ఐ శేఖర్, సునందా సిబ్బంది పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI : TELTEL / 2022 / 83463

# అడవులు లేనిది,అభివృద్ధి లేదు,అభివృద్ధి చెందలేం





**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-ప్రకృతిని వెంటబెట్టుకొని,ప్రకృతితోనే నడవాలి**
**-అటవీ కార్యాలయ భవన శతాబ్ది వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 3(తరంగాలు) ఖమ్మం :**

అడవులు లేనిది అభివృద్ధి లేదని, అభివృద్ధి చెందమని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.సోమవారం అటవీశాఖ కార్యాలయ భవన శతాబ్ది ఉత్సవాల్లో జిల్లా కలెక్టర్,ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ డా.సి.సువర్ణ,సిసిఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం,వరంగల్ డా.భీమా నాయక్, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి పాల్గొన్నారు.కార్యక్రమంలో విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అటవీ అధికారులకు నివాళులర్పించారు. అటవీశాఖ లో పనిచేసి పదవీ విరమణ పొందిన, శాఖలో పనిచేస్తున్న అధికారులు తమ అనుభవాలను తెలిపారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ పై డాక్యుమెంటరీ ప్రదర్శించారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రకృతి ని ప్రక్కన పెట్టుకొని,ప్రకృతి వెంట నడిస్తేనే అన్ని విధాలా ప్రయోజనమన్నారు. అటవీశాఖ కార్యాలయం,కలెక్టర్ క్యాంపు కార్యాలయం, పోలీస్ కమీషనర్ క్యాంపు కార్యాలయాల నిర్మాణం వంద సంవత్సరాలకు పైగా జరిగి,ఇప్పటికి ఉపయోగం ఉన్నాయి.ఇన్ని సంవత్సరాలుగా ఎంతో మంది పెద్దలు అద్భుతంగా పనిచేశారు కాబట్టి,మాకు అప్పుడు ఇక్కడ పనిచేసే అదృష్టం కల్గిందని భావిస్తామన్నారు.కనిపించేది కలెక్టర్,సిపి,డిఎఫ్ఓ అయిన,వారి వెనుక పనిచేసేది వందలాది మంది ఉంటారన్నారు.ప్రతి ఎకరం అటవీ భూమిని కాపాడడానికి అటవీశాఖ అహర్నిశలు కృషి చేస్తుందని కలెక్టర్ తెలిపారు. అడవులు అడవులు అవసరమా అనే భావన ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా ఉందని,అడవులు లేనిది అభివృద్ధి లేదని అన్నారు.కృత్రిమ భవనాలు, వస్తువులు కట్టుకొని కొంతకాలం సంతోషంగా వుండగలమేమో కానీ,వచ్చే తరాలకు అన్య6చేసిన వారమవుతామన్నారు. ప్రతి పండగ లో ప్రకృతి ఉంటేనే అభివృద్ధి అనే నమ్మకం పెట్టుకున్నాం,అదే ఆలోచనతోనే ముందుకు వెళుతున్నామన్నారు.అడవుల కున్న విలువ,అడవుల అవసరం గురించి విస్తృత ప్రచారం కల్పించి ప్రజల్లో అవగాహన,చైతన్యం తేవాలన్నారు.ప్రకృతిని తోడుపెట్టుకుంటే ఆర్థికంగా బలపడవచ్చు,ఆరోగ్యాంగా బలపడవచ్చు,వచ్చే తరాలకు ఒక మంచి ఆస్తిని ఇవ్వవచ్చన్నారు.వైల్డ్ లైఫ్,ఎకో టూరిజానికి అటవీశాఖ చేస్తున్న కృషికి సంపూర్ణంగా సహకరిస్తామని కలెక్టర్ అన్నారు. విద్య,వైద్యం,అడవులు అందరికి ఉపయోగంగా వుంటాయని, అందరికి అభివృద్ధి ఇస్తుందని,కాని దాని విలువ కొందరికే తెలుస్తుందని అన్నారు. అందరికోసం కొందరి శ్రమ పనిచేస్తుందని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అటవీశాఖ విశ్రాంత అధికారులు, ఎఫ్డివో లు, ఎఫ్ఆర్వో లు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.సత్తుపల్లి డివిజన్ తల్లాడ పరిధిలోని కనకగిరి రిజర్వ్ ఫారెస్ట్ పులిగుండల ప్రాజెక్ట్ ను ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ,జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి పరిశీలించారు.సుమారు 5 కిలోమీటర్లు అడవిమార్గం గుండా కాలినడకన గుట్ట పైకి ఎక్కి పులిగుండాలను కలెక్టర్ సందర్శించారు.ఎకో టూరిజం ప్రణాళికలో భాగంగా కలెక్టర్ కమాండర్ జీపులో ప్రయాణించి పచ్చని సోయగంతో ఉన్న అటవీని సంరక్షిస్తూ ఇక్కడ ఆహ్లాదకరమైన పరిస్థితులు ఏర్పాటు చేసేందుకు కార్యాచరణ కోసం మొత్తం ఏరియాని పరిశీలించారు. పాలపిట్ట ఓరియల్ టవర్ ఎక్కి బైనాక్యులర్ ద్వారా చుట్టుపక్కల ఏరియల్ వ్యూ కలెక్టర్ చూశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....ఎక్కువగా మనకు ప్రకృతి పరంగా అందమైన గుట్టలు,చెరువు,గుట్టల నుండి జాలూవారే నీళ్ల తో అడవిని పర్యాటక రంగంగా అభివృద్ధి చేసుకోవాలని,దీనివల్ల ఆర్యోగమనే సంపద వస్తుందని అన్నారు. రానున్న తరాలకు పర్యాటక ప్రాంతంగా తీసుకొని వచ్చి ప్రకృతిని కాపాడుతూ,అభివృద్ధి చేస్తామని తెలిపారు.ప్రకృతిని కాపాడుకోలేక మనకు అనేక ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని,దానిని నివారించేందుకు అభివృద్ధి చేపట్టామన్నారు. పులిగుండల ప్రాజెక్టు లో ఆహోద్లం పంచే విధంగా సౌకర్యాలు ఏర్పాటు చేసి సందర్శకులను ఆకర్షించేలా చర్యలు చేపట్టామని కలెక్టర్ తెలిపారు.పర్యాటకుల కోసం చెరువులో బోటింగ్,వసతి కాటెజ్ లు,భోజనం,త్రాగునీరు వసతులను కల్పిస్తున్నామని అన్నారు.ప్రతి ఒక్కరూ కుటుంబం,పిల్లలతో సందర్శించి ఆనందంగా గడిపేలా కార్యక్రమం తయారు చేస్తామని అన్నారు.చెరువులో సంచరించే పక్షులు, పులిగుండల చరిత్ర చెప్పే విధంగా వినూత్న కార్యక్రమాల నిర్వహణకు గైడ్ లు కూడా అందుబాటులో ఉంటారని అన్నారు.పిల్లలకు సైక్లింగ్,ఓపెన్ జిమ్,అడ్వెంచర్ యాక్టివిటీస్ వంటివి అభివృద్ధి చేస్తామని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్పి సిఇఓ దీక్షా రైనా,అటవీ అభివృద్ధి అధికారిణి మంజుల,అటవీ రేంజ్ అధికారి జి.నాగేశ్వరరావు,అటవీశాఖ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం వాల్ పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్




**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 03 (తరంగాలు)**
కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద 125 - గాజులరామారం డివిజన్ మెట్కానిగూడ రాజీవ్ గాంధీ నగర్ లోని శ్రీ మల్లికార్జున స్వామి జాతర మహోత్సవ ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కి అందజేసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... గాజుల రామారం ప్రజల ఇలవేల్పుగా పూజలు అందుకుంటున్న శ్రీ మల్లికార్జున స్వామి జాతర మహోత్సవాన్ని విజయవంతం చేసేందుకు ఆలయ కమిటీ సభ్యులకు నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరిశే శ్రీనివాస్ యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు పాండు యాదవ్, మల్లేష్ యాదవ్, సత్యనారాయణ యాదవ్, గోపాల్ యాదవ్, నాగేష్ యాదవ్, ఆంజనేయులు యాదవ్, ఎస్. గోపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్నం 2 గంటల వరకు విధులకు హాజరుకాని అధికారులు



**నారాయణఖేడ్, ఫిబ్రవరి 03 (తరంగాలు)**
నారాయణఖేడ్ పట్టణంలోని సహాయ కార్మిక శాఖ కార్యాలయం అధికారులు మధ్యాహ్నం 2 గంటలయినా విధులకు హాజరుకాలేరు. ఉదయం 10:30 నిమిషాలకు విధులకు రావాల్సిన సహాయ కార్మిక అధికారి గిరిరాజు, జూనియర్ అసిస్టెంట్ సాయిలులు సోమవారం మధ్యాహ్నం 2 గంటల వరకు కూడా కార్యాలయానికి రాలేరు.వీళ్లిద్దరు చుట్టం చూపుగా విధులకు రావడం వల్ల వివిధ పథకాల లబ్దిదారులు,కొత్త లేబర్ కార్డ్ దరఖాస్తు దారులు నెలలు,రోజుల తరబడి కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. కార్యాలయంలో కేవలం అటెండర్, కంప్యూటర్ ఆపరేటర్లు మాత్రమే ప్రతిరోజు దర్శనమిస్తున్నారు.ఈ విషయం జిల్లా అధికారులతో మాట్లాడుదామని ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయింది.ఇప్పటికైనా రాష్ట్ర కమిషనర్ జోక్యం చేసికొని స్థానిక కార్యాలయం అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## నూతన శ్రీశ్రీశ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ మూర్తి ప్రతిష్ఠా మహోత్సవం







**మహబూబాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్ దంపతులు, నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి, డిసిసి అధ్యక్షులు జన్నా భరత్ చందర్ రెడ్డి...**

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 03 (తరంగాలు)**
మహబూబాబాద్ మండల కేంద్రంలోని ముడుపుగల్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయ ప్రారంభోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మహబూబాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్ దంపతులు, నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి, డిసిసి అధ్యక్షులు జన్నా భరత్ చందర్ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామస్తులు మరియు బంధు మిత్రులు ఆహ్వానం మేరకు పాల్గొనడం జరిగిందని, శ్రీ వెంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్టశ్వర్యాలతో సుఖశాంతులతో ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మార్కెట్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, అన్ని మండల పార్టీ అధ్యక్షులు, గ్రామ నాయకులు, పట్టణ నాయకులు, వార్డ్ కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్లు, మాజీ ప్రజా ప్రతినిధులు యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ఫిబ్రవరి 7 న జరుగు లక్ష డప్పులు వెయ్యి గొంతుల బహిరంగసభ



**-ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి దళితరత్న, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత ,కొండ ఎల్లయ్య మాదిగ....**

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 03 (తరంగాలు)**
ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి ఎస్సీ ల ఏ బి సి డి వర్గీకరణ కొరకు ఈనెల 7 న జరుగు లక్ష డప్పులు వెయ్యి గొంతుకల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ. మహబూబాబాద్ టౌన్ , కేటీఆర్, జగజ్జీవన్ రామ్ కాలనీ లో డప్పులతో దండోరా వేసి ప్రచారం నిర్వహించిన కోంద్ర ఎల్లయ్య మాట్లాడుతూ ఎస్సీ ల ఏ బి సి డి వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో తీర్మానం చేసి వెంటనే వర్గీకరణ అమలుకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తున్నాం. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహిత గౌ.శ్రీ.. మందకృష్ణ మాదిగ గారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ సభకు ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ గారి ఆదేశానుసారం గ్రామ గ్రామాన సభకు లక్షలాదిగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిస్తున్నాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి ఏక సభ్య కమిషన్ నివేదిక ఈ రోజు ది: 03-02-2025 ప్రభుత్వానికి అప్పగించినందున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏమాత్రం మాదిగల పట్ల చిత్తశుద్ధి ఉన్న ఆలస్యం చేయకుండా రేపో మాపో అసెంబ్లీ సమావేశం ఏర్పాటు చేయుచున్నందున ఎస్సీ వర్గీకరణ ఆమోదింప చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ప్రభుత్వం ఫిబ్రవరి 7 న జరుగు సభ కంట ముందుగానే వర్గీకరణ ఆమోదింప చేస్తే హైదరాబాదులో జరిగే కార్యక్రమంను సంతోషకరంగా డప్పుల కార్యక్రమ%శీ% నిర్వహిస్తామని లేనిచో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కమిటీ ఏ నిర్ణయం తీసుకున్న ప్రభుత్వమే బాధ్యత వహించవలసి ఉంటుందని హెచ్చరిస్తున్నాం. సమస్యను ఉత్పన్నం చేయకుండా మాదిగ మాదిగ ఉపకులాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో నాయకపోడు సేవా సంఘం జిల్లా అధ్యక్షులు పులి శ్రీను, మహజన మహిళా సంఘం జిల్లా కార్యదర్శి సిహెచ్ రాధ, ఎమ్మార్పీఎస్ మహిళా అధ్యక్షురాలు కుక్కల సుధారాణి, దేవి ఉపేందర్, బాలరాజు, సమ్మయ్య, సత్యబాలు, జయరాజు, నారాయణ, వెంకటేష్, సుభద్ర, రాధ, బాలమ్మ, సరోజ, ప్రగతి, లత, శ్రీవిద్య, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు..

## రాహుల్ వ్యాఖ్యలు సత్యదూరం

మండిపడ్డ విదేశాంగమంత్రి జై శంకర్



న్యూఢిల్లీ,తరంగాలు

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ విమర్శలు గుప్పించారు. డొనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకారోత్సవం విషయంలో తన పర్యటనపై రాహుల్ చేసిన వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించారు. ట్రంప్ ప్రమాణ స్వీకారానికి ముందు గతేడాది డిసెంబరులో జైశంకర్ అమెరికా పర్యటన చేసిన సంగతి తెలిసిందే. ఈ పర్యటనను ఉద్దేశిస్తూ రాహుల్ గాంధీ లోక్‌సభలో కీలక వ్యాఖ్యలు చేశారు. 'డొనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకారోత్సవానికి ప్రధాని మోదీని ఆహ్వానించాలని అమెరికాను కోరేందుకు జైశంకర్ వెళ్లి ఉంటారు. ఆహ్వానం కోసం మూడు నుంచి నాలుగు సార్లు ఆయనను అక్కడి పంపారు' అంటూ కాంగ్రెస్ నేత వ్యాఖ్యానించారు. దీనిపై తాజాగా స్పందించిన విదేశాంగ మంత్రి మండిపడ్డారు. రాహుల్ గాంధీ చెప్పేవి అవాస్తవమని కొట్టిపారేశారు. 'కొద్ది రోజుల క్రితం నా అమెరికా పర్యటనపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారు. నేను జో బైడెన్ అడ్మినిస్ట్రేషన్‌లోని సెక్రటరీ, ఎన్ఎస్ఏను కలిసేందుకు అక్కడి వెళ్లాను. అదేవిధంగా మన కాన్సుల్స్ జనరల్ సమావేశానికి అధ్యక్షత వహించాను. అంతేగానీ, ప్రధాని మోదీకి ఆహ్వానం అందించడం గురించి ఎలాంటి చర్చలు జరపలేదు' అని జైశంకర్ 'ఎక్స్' (ట్విటర్) వేదికగా స్పష్టతనిచ్చారు. 'సాధారణంగా మన ప్రధాని ఇలాంటి కార్యక్రమాలకు హాజరుకారనే విషయం అందరికీ తెలిసిందే. అయినప్పటికీ రాహుల్ గాంధీ అవాస్తవాలు మాట్లాడుతున్నారు. ఆయన రాజకీయంగా ఇలాంటి ప్రకటనలు చేస్తున్నారు. దేశ, విదేశాల్లో భారత్ ప్రతిష్ఠకు భంగం కలిగించేందుకు ప్రయత్నిస్తున్నారు' అని మండిపడ్డారు. మరోవైపు, కేంద్రమంత్రి కిరణ్ రిజిజు.. రాహుల్ వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 'మన దేశ ప్రధాని మోదీ గురించి ఆయన నిరాధారమైన ప్రకటనలు ఎలా చేస్తున్నారు?రెండు దేశాల మధ్య సంబంధాలపై రాహుల్ ఈ విధంగా ఎలా మాట్లాడగలుగుతున్నారు' అని దుయ్యబట్టారు.

## ఫిబ్రవరి 14న ఆ స్కూళ్లకు సెలవు..



హైదరాబాద్ :

షబ్-ఎ-బరాత్(ముస్లింలకు పవిత్రమైన రాత్రి) సందర్భంగా ప్రభుత్వం ఫిబ్రవరి 14న సెలవు ప్రకటించింది. నెలవంక కనిపించడంతో ఆ రోజున షబ్-ఎ-బరాత్ నిర్వహించాలని మతపెద్దలు ఖరారు చేశారు. అయితే ఇది సాధారణ సెలవుదినం కాకుండా ఆప్షనల్ హాలిడేగా పేర్కొంది. ఫిబ్రవరి 14న కొన్ని పాఠశాలలకు సెలవు ఉండగా మరికొన్ని మైనారిటీ స్కూళ్లు మరుసటి రోజు సెలవు పాటిస్తాయి. దీంతో పాటు ప్రభుత్వ ఉద్యోగులకు ఆప్షనల్ హాలిడే వర్తించనుంది.

## కుంభమేళాలలో జనజాతర

-వసంతపంచమితో పోటెత్తిన భక్తజనం

-మూడంచెల భద్రతతో సమీక్షించిన అధికారులు

-భక్తుల తాకిడిపై సిఎం యోగి వేకువజామునే సమీక్ష

ప్రయాగ్‌రాజ్,తరంగాలు



ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళాలో భక్తులు జాతర కొనసాగుతోంది. సోమవారం వసంత పంచమి సందర్భంగా అమృతస్నానాలకు భక్తులు క్యూ కట్టారు. సోమవారం తెల్లవారుజాము నుంచే త్రివేణీసంగమంలో పెద్ద ఎత్తున భక్తులు పుణ్యస్నానాలు చేసారు. వసంత పంచమి ని పురస్కరించుకొని సోమవారం 4 కోట్ల నుంచి 6 కోట్లమంది జనం రానున్నట్లు అధికారులు అంచనా వేసారు. మౌనీ అమావాస్య రోజున చోటుచేసుకున్న తొక్కిసలాట ఘటన నేపథ్యంలో కుంభమేళా ప్రాంతంలో భద్రతను మరింత పటిష్టం చేశారు. మూడంచెల భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేశారు. అటు యూపి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తెల్లవారుజామున 3.30 గంటల నుంచే పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించారు. ఉదయం 6 గంటల్లోపే కొంతమంది అఖాడాలు అమృతస్నానాలు ఆచరించారు. నాగసాధువులు కూడా రానున్నారు. త్రివేణీ సంగమం వద్ద భక్తులపై హెలికాప్టర్లతో పూలవర్షం కురిపించారు. తెల్లవారుజామున 4 గంటల వరకు 16.58 లక్షల మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. జనవరి 13న కుంభమేళా ప్రారంభం కాగా.. ఇప్పటివరకు 34.97కోట్ల మంది పుణ్యస్నానాలు చేసినట్లు అధికారులు వెల్లడించారు. 144ఏళ్లకోసారి వచ్చే ఈ మహా కుంభమేళా ఫిబ్రవరి 26 వరకు కొనసాగనుంది.

# కృత్రిమ మేధలో రాణించేలా ఏఐ వర్సిటీ

-ఏఐ అంటే హైదరాబాద్ స్ఫురించేలా చేస్తాం

-ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి



హైదరాబాద్,తరంగాలు

తెలంగాణ యువతను 'కృత్రిమ మేధ'లో నిపుణులుగా తీర్దిదిద్దాలనే సంకల్పంతో ఏఐ సిటీలో ఏఐ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. 200 ఎకరాల్లో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఏఐ సిటీని నిర్మించ బోతున్నట్లు వెల్లడించారు. రాబోయే రోజుల్లో ఏఐ అంటే తెలంగాణ.. హైదరాబాద్ గుర్తుకు వచ్చేలా దాన్ని తీర్చి దిద్దుతామన్నారు. ఈ వర్సిటీ నిర్వహణలో సంబంధిత పరిశ్రమలు, నిపుణులను భాగస్వామ్యం చేస్తామన్నారు. ఎమర్జింగ్ టెక్నాలజీస్‌లో పెట్టుబడులు పెట్టాలనుకునే పారిశ్రామికవేత్తలను ప్రభుత్వం తరఫున అన్ని రకాలుగా ప్రోత్సహిస్తామన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక సేవలు అందిస్తోన్న డిపాజిటరీ ట్రస్ట్, క్లియరింగ్ కార్పొరేషన్(డీటీసీసీ) నూతన కార్యాలయాన్ని శ్రీధర్‌బాబు ప్రారంభించారు. డీటీసీసీ.. భారత్‌లో తన రెండో కార్యాలయాన్ని హైదరాబాద్‌లో ప్రారంభించినందుకు శ్రీధర్ బాబు సంతోషం వ్యక్తం చేశారు. ఇక్కడ సుమారు 500 మందికి కొత్తగా ఉద్యోగావకాశాలు రానున్నాయని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో 2వేల మందికి ఉద్యోగాలు లభించనున్నాయని చెప్పారు. వీటిలో అధిక శాతం తెలంగాణ యువతకు ఇవ్వాలని కోరగా అందుకు యాజమాన్యం అంగీకరించినట్లు శ్రీధర్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. 'యువత వినూత్నంగా ఆలోచించాలి. నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలి. ఆ దిశగా కృషి చేసే వారికి ప్రభుత్వం అండగా ఉంటుంది. హైదరాబాద్ అనగానే అందరికీ కేవలం సాఫ్ట్‌వేర్ కంపెనీలే గుర్తుకొస్తాయి. కానీ.. ఇక్కడ అన్ని రంగాలకు చెందిన కంపెనీలున్నాయి. 100 నుంచి 120 కంపెనీలు హైదరాబాద్ నుంచే ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక సేవలందిస్తున్నాయి. అన్ని రకాల పరిశ్రమలను స్థాపించేందుకు అనువైన వాతావరణం తెలంగాణలో ఉంది. పరిశ్రమలకు కావాల్సిన నైపుణ్యమున్న మానవ వనరులను మేం అందిస్తాం. నిశ్చింతగా తెలంగాణలో పెట్టుబడులు పెట్టొచ్చు' అని శ్రీధర్‌బాబు తెలిపారు

# ఢిల్లీని లూటీ చేసిన బడేమియా, ఛోటేమియా

-ఎన్నికల ప్రచారంలో కేజ్రీవాల్, సిసిఓడియాలపై విమర్శలు

-డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే అభివృద్ధి సాధ్యమన్న అమిత్ షా



న్యూఢిల్లీ,తరంగాలు

డబుల్ ఇంజన్ బిజెపి ప్రభుత్వం ఉన్న రాష్ట్రాలుగత పది సంవత్సరాల్లో పురోగమించాయని, కానీ ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) సాకులు చూపుతో కేంద్రంతో పోరాడిన కారణంగా ఢిల్లీ వెనుకబడిందని భారతీయ జనతా పార్టీ అగ్ర నేత, కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా చెప్పారు. ఢిల్లీ ఎన్నికల్లో భాగంగా సోమవారం జంగ్‌పురాలో ఒక బహిరంగ సభలో మాట్లాడిన అమిత్ షా ఆప్ అధినేత అర్వింద్ కేజ్రీవాల్, ఆయన ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాలను 'బడే మియాఁ, ఛోటే మియాఁ' అని పేర్కొన్నారు. వారిద్దరు ఢిల్లీని 'లూటీ చేశారు' అని ఆయన ఆరోపించారు. 'డబుల్ ఇంజన్ బిజెపి ప్రభుత్వం ఉన్న రాష్ట్రాలు గడచిన పది సంవత్సరాల్లో ప్రగతి సాధించాయి. ఢిల్లీ వెనుకబడింది. వారు సాకులు చెబుతూ, ఏడుపుగొట్టు పిల్ల వలె కేంద్రంతో పోరాడసాగారు' అని కేంద్ర హోమ్ శాఖ మంత్రి పేర్కొన్నారు. జంగ్‌పురా అసెంబ్లీ సీటు నుంచి బిజెపి అభ్యర్థి తార్విందర్ సింగ్ మార్వాహ్‌పై పోటీ చేస్తున్న సిసోడియాపై అమిత్ షా సరికొత్త విమర్శనాస్త్రాలు సంధిస్తూ, మద్యం కుంభకోణం సందర్భంగా జైలుకు వెళ్లిన దేశంలో ఏకైక విద్యా శాఖ మంత్రి ఆయనే అని ఎద్దేవా చేశారు. కేజ్రీవాల్ ఢిల్లీ ప్రజలకు అబద్ధాలు చెప్పారని, వారికి ఆయన చెత్త, విషపు నీరు, అవినీతి మాత్రమే ఇచ్చారని అమిత్ షా ఆరోపించారు. 'బడే మియాఁ, ఛోటే మియాఁ తప్పుడు వాగ్దానాలు చేసిన తరువాత ఢిల్లీని దోచుకున్నారు. వారిద్దరు ఎన్నికల్లో ఓడిపోబో తున్నారు' అని ఆయన అన్నారు. ఢిల్లీని ప్రపంచ శ్రేణి నగరంగా తీర్చిదిద్దగల ఏకైక పార్టీ బిజెపి అని అమిత్ షా చెప్పార. యమునలో స్నానం చేస్తానన్న తన వాగ్దానాన్ని నెరవేర్చలేకపోయినందుకు కూడా కేజ్రీవాల్‌ను ఆయన దుయ్యబట్టారు. 'కేజ్రీవాల్ నదిలో స్నానం చేయలేదు, దానితో బిజెపి కార్యకర్తలు ఆయన కటౌట్‌ను నదిలో ముంచారు. నదిలో కాలుష్యం వల్ల కటౌట్ చాలా దెబ్బ తిన్నదని వారు గ్రహించి దానిని ఎయిమ్స్‌లో చేర్పించవలసి వచ్చింది' అని షా వ్యంగ్యోక్తి విసిరారు. యమున నది తీరాన్ని మూడు సంవత్సరాల్లో అభివృద్ధి చేస్తామని, ఢిల్లీ వాసులకు ఆయుష్మాన్ పథకం కింద ఉచిత ఆరోగ్యసేవలు అందిస్తామని బిజెపి అగ్ర నేత వాగ్దానంచేశారు. కేజ్రీవాల్ ముఖ్యమంత్రి కావడానికి ముందు ఇల్లు, కారు లేదా భద్రత వంటి అధికారపూర్వక సదుపాయాలు వినియోగించుకోబోనని వాగ్దానం చేశారని ప్రజలకు ఆయన గుర్తు చేశారు, కానీ, 'ముఖ్యమంత్రి అయిన తరువాత ఆయన కారు, భద్రత, బంగళా ఉపయోగించుకున్నారు, ఒక బంగళాతో సంతృప్తి చెందక ఆయన నాలుగింటిని కూలగొట్టి, డిజైనర్ పాలరాయి, రిమోట్ కంట్రోల్డ్ కర్టెన్లు. మోషన్ సెన్సర్ లైట్లు, బంగారు కమోడ్, రూ. 50 కోట్లు ఖరీదు చేసే తివాచీ, రూ. 15 కోట్లు విలువ చేసే వాటర్ ప్యూరిఫయర్, రూ. 15 లక్షలు విలువ చేసే రి÷-లకైనింగ్ సోఫాతో 50 వేల చదరపు గజాల్లో 'అద్దాల మేడ' కట్టించుకున్నారు' అని షా ఆరోపించారు. సిసోడియాపై అమిత్ షా విరుచుకుపడుతూ, ఆ ఆప్ నేత విద్యను అలక్ష్యం చేశారని, దానికి బదులు ఢిల్లీలో ప్రతి మూల, మతపరమైన ప్రదేశాల సమీపాన కూడా మద్యం దుకాణాలు తెరిచారని ఆరోపించారు.

# ఢిల్లీ ఎన్నికల ప్రచారానికి తెర

5న ఎన్నికలకు భారీగా ఏర్పాట్లు




న్యూఢిల్లీ,తరంగాలు

దేశ రాజధాని దిల్లీలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి తెర పడింది. సాయంత్రం 5గంటలకు అన్ని రాజకీయ పార్టీల మైకులు మూగబోయాయి. 70 అసెంబ్లీ స్థానాలకు ఫిబ్రవరి 5న పోలింగ్ జరగనుండగా.. 8వ తేదీన వారి భవితవ్యం తేలనుంది. పోలింగ్‌కు ముందు రెండు రోజులు కీలకం కావడంతో అప్రమత్తమైన ఎన్నికల సంఘం ప్రలోభాలను అరికట్టేందుకు నిఘా పెంచింది. చివరి రోజున రాజకీయ పార్టీలు హోరాహోరీ ప్రచారం నిర్వహించాయి. అధికారం కాపాడుకునేందుకు అధికార ఆమ్‌ఆద్మీ పార్టీ అనేక హామీలతో ప్రజల్లోకి వెళ్లింది. రెండు దశాబ్దాలకు పైగా అధికారానికి దూరమైన భాజపా చివరి రోజు 22 రోడ్ షోలు నిర్వహించింది. ఒక్కసారి అవకాశం ఇవ్వాలంటూ ఓటర్లకు విజ్ఞప్తి చేసింది. 2013కు ముందు పదిహేనేళ్లు పాలించిన కాంగ్రెస్.. మరోసారి అధికారంలోకి వచ్చేందుకు ప్రయత్నాలు చేసింది. మరోవైపు ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహించేందుకు ఎన్నికల సంఘం విస్తృత ఏర్పాట్లు చేసింది. ఎన్నికల సంఘం ప్రకారం.. దిల్లీలో 1.56కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. వీరికోసం 13,766 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయగా.. ఇందులో దివ్యాంగుల కోసం 733 కేంద్రాలున్నాయి. పోలింగ్ కేంద్రాల వద్ద రద్దీని తెలుసుకునేందుకు క్యూ మేనేజిమెంట్ సిస్టమ్ అప్లికేషన్‌ను దేశంలోనే తొలిసారిగా ప్రవేశపెడుతున్నారు. వృద్ధులు, దివ్యాంగుల కోసం ముందస్తు పోలింగ్ సదుపాయం కల్పించగా.. ఇప్పటికే 7,980 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. పోలింగ్ నేపథ్యంలో దేశ రాజధానిలో భారీ సంఖ్యలో కేంద్ర బలగాలను మోహరించారు. 200 కంపెనీలకు పైగా సాయుధ బలగాలు, 15వేల మంది హోంగార్డులు, 35వేల మంది దిల్లీ పోలీసులు ఎన్నికల విధుల్లో ఉండనున్నారు. 3వేల పోలింగ్ బూత్‌లను సున్నితమైనవిగా గుర్తించిన ఎన్నికల అధికారులు.. కొన్ని ప్రాంతాల్లో డ్రోన్లతో పర్యవేక్షించేందుకు సిద్ధమయ్యారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనకు సంబంధించి జనవరి 7 నుంచి ఇప్పటివరకు 1049 కేసులు నమోదయ్యాయి. లక్ష లీటర్ల మద్యాన్ని సీజ్ చేయడంతోపాటు 1353 మందిని అరెస్టు చేశారు. రూ.77కోట్ల విలువైన 196 కిలోల డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు.

# బిజినెస్

## యమహా బైక్‌లపై సూపర్ ఆఫర్లు.. ఆ రెండు మోడళ్లపై భారీ తగ్గింపు



ప్రీమియం బైక్ సెగ్మెంట్ లో తమ పరిధిని పెంచుకునేందుకు యమహా మోటార్ ఇండియా చర్యలు తీసుకుంటోంది. దీనిలో భాగంగానే ఆర్ 3, ఎంటీ -03 బైక్ లను విడుదల చేసింది. అయితే కస్టమర్లను ఆకట్టుకునేందుకు ధరలను తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ ప్రకారం యమహా ఆర్ 3 రూ.3.60 లక్షలు, యమహా ఎంటీ 3 రూ.3.50 లక్షలు (ఎక్స్ షోరూమ్) కు అందుబాటులోకి వచ్చాయి. ఈ రెండు మోటారు సైకిళ్లు 321 సీసీ ట్విన్ సిలిండర్ లిక్విడ్ కూల్డ్ ఇంజిన్ తో అందుబాటులోకి వచ్చాయి. ఇంజిన్ నుంచి 41 హెచ్ పీ పవర్, 29.5 ఎన్ ఎం టార్కు ఉత్పత్తి అవుతుంది. అలాగే సిక్స్ స్పీడ్ గేర్ బాక్స్ అమర్చారు. ఆర్ 3 బైక్ ఐకాన్ బ్ల్యూ, యమహా బ్లాక్ కలర్ ఆప్షన్లలో అందుబాటులో ఉంది. ఎంటీ 03 బైక్ మాత్రం మిడ్ నైట్ సియాన్, మిడ్ నైట్ బ్లాక్ కలర్ ఆప్షన్లలో లభిస్తోంది.యమహా నుంచి విడుదలయ్యే ద్విచక్ర వాహనాలంటే యువతకు చాలా ఇష్టం. వారికి అవసరమైన బైక్ లను తయారు చేయడానికి కంపెనీ ఎంతో ప్రాధాన్యం ఇస్తోంది. దానిలో భాగంగా గతేడాది యమహా ఆర్ 3, ఎంటీ -03 బైక్ లను మార్కెట్ లోకి అందుబాటులోకి తీసుకువచ్చింది. ఇవి రైడింగ్ చేయడానికి బాగున్నప్పటికీ, అద్భుతమైన లుక్కింగ్ ఉన్నప్పటికీ ఆశించిన స్థాయిలో ఆదరణ పొందలేదు. డీలర్ల వద్ద ఇంకా పెద్ద మొత్తంలో అమ్ముడు పోని ఇన్వెంటరీ ఉండిపోయింది. దీంతో వినియోగదారులను ఆకర్షించడానికి తాజాగా తగ్గింపు ధరలు ప్రకటించింది. యమహా ఆర్ 3, ఎంటీ 03 పేరుగల రెండు మోటారు సైకిళ్లు చాలా అద్భుతమైన పనితీరుతో ఆకట్టుకుంటున్నాయి. బలమైన టాప్ ఎండ్ ఇంజిన్, మంచి డిజైన్ తో మార్కెట్ లోకి అందుబాటులోకి వచ్చాయి. అయితే ధర ఎక్కువగా ఉండడంతో పూర్తిస్థాయిలో ఆదరణకు నోచుకోలేదు. ఇప్పుడు కొత్తగా తగ్గించిన ధరలతో కొనుగోళ్లు పెరుగుతాయని ఆశిస్తున్నారు. యమహా ఆర్ 3 మోటారు సైకిల్ ధరను తగ్గించడంతో ప్రస్తుతం కవాసాకి నింజా 300కి దగ్గరలో ఉంది. అలాగే అప్రిలియా ఆర్ 457 బైక్ కంటే రూ.40 వేలు తక్కువ ధరకు చేరింది. ఇక యమహా ఎంటీ 03 బైక్ కు మధ్య తరగతి ప్రజలకు అందుబాటులోకి వచ్చింది.

## డాలర్‌తో పోలిస్తే ఆల్ టైం కనిష్టానికి రూపాయి

అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల పలు దేశాలపై సుంకాల విధింపు నిర్ణయాల కారణంగా కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ క్రమంలోనే ప్రపంచవ్యాప్తంగా వాణిజ్య యుద్ధం ఆందోళనలు మొదలయ్యాయి. ఈ క్రమంలోనే భారత స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో కొనసాగుతున్నాయి. ఇదే సమయంలో 2025 ఫిబ్రవరి 3న భారత రూపాయి డాలర్‌తో పోలిస్తే 87.29కి పతనమైంది. ఈ క్రమంలో అత్యంత కనిష్ట స్థాయికి చేరుకుంది. ట్రంప్ అధిక సుంకాల విధింపులు, అమెరికా డాలర్‌కు ఉన్న అధిక డిమాండ్ వల్ల ఇది జరిగిందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు.

**ట్రంప్ బెదిరింపులు..**

ట్రంప్ సుంకాల బెదిరింపులు ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల కరెన్సీలను ప్రభావితం చేశాయి. దీంతో డాలర్‌కు పెరిగిన డిమాండ్ కారణంగా రూపాయి మరింత పతనమైంది. ముఖ్యంగా చమురు దిగుమతులు, డాలర్ క్రయవిక్రయాల నేపథ్యంలో అమెరికా డాలర్ సూచిక వృద్ధి చెందడం వల్ల భారత రూపాయి మరింత



బలహీనంగా మారింది. రూపాయి విలువ 87.29 వద్ద ప్రారంభమైంది. ఇది శుక్రవారం ముగింపుతో పోలిస్తే 67 పైసలు తగ్గింది. ఇక డాలర్ విషయానికి వస్తే ఇండెక్స్ 109.77 వద్ద ట్రేడవుతోంది, ఇది గతంతో పోలిస్తే 1.30 శాతం పెరిగింది.

**ఇతర దేశాల కరెన్సీలు కూడా..**

ఈ పరిణామాలు యూరో, యెన్, ఇతర ఆసియా కరెన్సీలపై కూడా ప్రభావం చూపించాయి. యూరో 1.0224, 1.2261, జపాన్ యెన్ 155.54కి పడిపోయాయి. ఈ సమయంలో బ్రెంట్ క్రూడ్ చమురు ధరలు 0.71 శాతం పెరిగి USD 76.21కి చేరుకున్నాయి. ఇది ప్రపంచవ్యాప్తంగా చమురు మార్కెట్‌లో మరిన్ని మార్పులను సూచిస్తుంది. దీంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, కెనడా, మెక్సికో, చైనాపై సుంకాలు విధించి, అంతర్జాతీయ వాణిజ్య సంబంధాల్లో ఉద్రిక్తతను సృష్టించారని నిపుణులు చెబుతున్నారు.

**ఈ సుంకాల విషయంలో..**

ఇప్పటికే కెనడా, మెక్సికో తమపై విధించిన సుంకాలకు ప్రతీకారంగా సమాధానమిచ్చే ప్రయత్నాలు చేశాయి. అయినప్పటికీ ఈ పరిస్థితులు ప్రపంచ ఆర్థిక మార్కెట్లలో అనిశ్చితిని పెంచి, భారత రూపాయిపై ఒత్తిడి తెచ్చాయి. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఈ నిర్ణయాల విషయంలో వెనక్కి తగ్గుతారా లేదా ఇలాగే కొనసాగిస్తారా లేదా అనేది చూడాలి. ఇలాగే కొనసాగితే ప్రపంచ మార్కెట్లకు ఇబ్బంది తప్పదని నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## శాంతించిన బంగారం.. గోల్డ్ ధర ఎంతో తెలుసా ??

కొనుగోళ్లు పెరగడం, అంతర్జాతీయ పరిణామాలు, అమెరికా ఎన్నికలు, ట్రంప్ విజయం వంటి చాలా కారణాలు ఇప్పుడు బంగారం ధరలు పెరిగేందుకు కారణమవుతున్నాయి. సరికొత్త రికార్డ్ గరిష్ఠానికి చేరుకున్నాయి. ఈ క్రమంలో ఫిబ్రవరి 3వ తేదీన హైదరాబాద్‌లో తులం బంగారం ఎంత పలుకుతుందో తెలుసుకుందాం. హైదరాబాద్ మార్కెట్లో బంగారం ధరలు వరుసగా రెండో రోజూ స్థిరంగా ఉన్నాయి. 22 క్యారెట్ల గోల్డ్ రేటు 10 గ్రాములు రూ. 77,450 వద్ద ట్రేడవుతోంది. ఇక 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 84 వేల 490 వద్దే



కొనసాగుతోంది. విజయవాడ, విశాఖపట్నంలో 10 గ్రాముల 22 క్యారెట్ గోల్డ్ రేటు రూ. 77, 440లు, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 84,480గా ఉంది. కేంద్ర బడ్జెట్ తర్వాత బంగారం ధరలు దిగవస్తాయని అంతా అంచనా వేసినప్పటికీ ప్రభుత్వం ఎలాంటి ప్రకటన చేయకపోడవంతో బంగారం ధరల్లో ఏ మార్పు కనిపించలేదని చెప్పవచ్చు. బంగారంతో పాటుగా వెండి రేట్లు సైతం స్థిరంగా కొనసాగుతున్నాయి. హైదరాబాద్ మార్కెట్లో వెండి రేటు వరుసగా మూడో రోజూ స్థిరంగానే ఉంది. ప్రస్తుతం కిలో వెండి రేటు రూ. 1,07,000 వద్ద ట్రేడవుతోంది.

## ఛాంపియన్స్ ట్రోఫీలో బుమ్రా ఆడేనా?

**-మెడికల్ స్కాన్ కోసం బెంగళూరుకు బుమ్రా**

భారత ప్రముఖ పేస్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా త్వరలో జరగనున్న ఛాంపియన్స్ ట్రోఫీలో పాల్గొనడంపై ఇంకా స్పష్టత రాలేదు. ఆస్ట్రేలియాలో జరిగిన 5వ టెస్టులో గాయపడిన బుమ్రా అప్పటి నుండి జాతీయ జట్టు తరఫున ఏ మ్యాచ్ ఆడలేదు. ఇంగ్లండ్‌తో జరగబోయే వన్డే సిరీస్‌లో కూడా అతను అందుబాటులో లేడు. బీసీసీఐ వైద్య బృందం అతన్ని ఛాంపియన్స్ ట్రోఫీకి సిద్ధంగా ఉంచేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తోంది. ఇదిలా ఉంటే, విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, రాహుల్ లాంటి భారత సీనియర్ ఆటగాళ్లు రంజీ ట్రోఫీలో పాల్గొని తమ ఆటను మెరుగుపర్చుకున్నారు. మహ్మద్ షమీ కూడా జట్టులోకి తిరిగి వచ్చాడు. అయితే బుమ్రా విషయంపై ఇంకా స్పష్టత లేదు. టైమ్స్ ఆఫ్ ఇండియా ప్రకారం, బుమ్రా తన వెన్నునొప్పికి సంబంధించి తాజా స్కాన్ కోసం బెంగళూరుకు వెళ్లాడు. ఈ స్కాన్ రిపోర్ట్ ఆధారంగా వైద్య బృందం, అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీకి నివేదికను అందించనుంది. ఆ నివేదిక ఆధారంగా బుమ్రా తిరిగి పోటీ క్రికెట్ ఆడగలడా అనే



విషయంలో నిర్ణయం తీసుకోనున్నారు. ఇంగ్లండ్‌తో జరిగే తొలి రెండు వన్డేలకు బుమ్రా అందుబాటులో ఉండడంలేదని అజిత్ అగార్కర్ వెల్లడించాడు. బుమ్రా ఫిబ్రవరి ప్రారంభంలో వైద్య బృందం నుంచి ఫిట్‌నెస్ క్లియరెన్స్ పొందిన తర్వాత, వన్డే సిరీస్ చివరి మ్యాచ్‌కు తిరిగి రావచ్చని సూచించారు. "బుమ్రా ప్రస్తుతం ఐదు వారాల విశ్రాంతి తీసుకుంటున్నాడు. అతని మెరుగుదలపై ఆధారపడి, ఫిబ్రవరిలో మరింత సమాచారం తెలుస్తుంది. బీసీసీఐ ఫిజియో నుండి అప్‌డేట్ రాగానే, అతని మళ్లీ క్రికెట్‌కు తిరిగి వచ్చే అవకాశంపై స్పష్టత వస్తుంది," అని అగార్కర్ వివరించాడు. ఛాంపియన్స్ ట్రోఫీ కోసం బుమ్రా పూర్తిగా కోలుకోవాలని భారత జట్టు కోరుకుంటోంది. అతని గాయం పూర్తిగా నయం అయితేనే, అతను పెద్ద టోర్నమెంట్‌లో ఆడే అవకాశముంటుంది. బుమ్రా ఆరోగ్యంపై మరింత స్పష్టత వచ్చే వరకు అతని ఛాంపియన్స్ ట్రోఫీ పాల్గొనడం అనిశ్చితంగానే ఉంది. భారత జట్టు మేనేజ్‌మెంట్, బీసీసీఐ వైద్య బృందం బుమ్రా ఫిట్‌నెస్‌పై నిరంతరం నజరుపెడుతోంది. గతంలో గాయాల కారణంగా కొన్ని ప్రధాన టోర్నమెంట్లకు దూరమైన అనుభవం ఉన్న బుమ్రా, ఈసారి పూర్తిగా కోలుకుని ఛాంపియన్స్ ట్రోఫీ కోసం సిద్ధంగా ఉండాలని జట్టు కోరుకుంటోంది. అతని లేకపోవడం భారత బౌలింగ్ విభాగానికి దెబ్బతీసే అవకాశం ఉన్నందున, సెలక్షన్ కమిటీ కూడా తగిన జాగ్రత్తలు తీసుకుంటోంది. బుమ్రా పూర్తిగా కోలుకుని తిరిగి జట్టులో చేరితే, భారత బౌలింగ్ దళం మరింత బలంగా ఉండే అవకాశముంది.

## మహిళ జట్టుకు భారీ నజరానా

**రూ.5 కోట్ల రివార్డ్ ప్రకటించిన బీసీసీఐ**

మహిళల అండర్-19 టీ20 ప్రపంచకప్‌ను గెలుచుకున్న భారత జట్టుకు బీసీసీఐ భారీ నజరానా ప్రకటించింది. జట్టు సభ్యులతో పాటు సహాయ సిబ్బందికి కలిపి రూ.5 కోట్లు అందజేయనున్నట్లు వెల్లడించింది. అండర్-19 మహిళల ప్రపంచకప్ సాధించినందుకు అభినందనలు తెలిపింది. మలేషియాలో జరిగిన అండర్-19 మహిళల టీ20 ప్రపంచ కప్ 2025 ఫైనల్ మ్యాచ్?లో సౌతాఫ్రికాపై 9 వికెట్ల తేడాతో టీమ్?ఇండియా ఘనవిజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 82 పరుగులకు ఆలౌటైంది. భారత బౌలర్ల విజృంభనతో సఫారీ జట్టు



విలవిల్లాడింది. మికీ వాన్ (23 పరుగులు)టాప్ స్కోరర్?. నలుగురు ప్లేయర్లు పరుగుల ఖాతా తెరవకుండానే పెవిలియన్ చేరారు. టీమ్‌ఇండియా బౌలర్లలో త్రిష 3, పరునిక, ఆయూషి, వైష్ణవి తలో 2, షబ్నమ్ 1 వికెట్ దక్కించుకున్నారు. సఫారీ జట్టు నిర్దేశించిన 83 పరుగుల లక్ష్యాన్ని, టీమ్‌ఇండియా అమ్మాయిలు 11.2 ఓవర్లలో 1 వికెట్? కోల్పోయి ఛేదించారు. గొంగడి త్రిష (44 పరుగులుబీ 33 బంతుల్లో: 8%ఇ%4) స్వల్ప ఛేదనలో అదరగొట్టింది. సనికె చల్కె (26 పరుగులు) రాణించింది. సౌతాఫ్రికా బౌలర్లలో రెనెకె 1 వికెట్ దక్కించుకుంది. ఇక ఈ టోర్నీలో ఆడిన ఏడు మ్యాచ్‌ల్లోనూ భారత్ నెగ్గింది. ఈ టోర్నీలో తెలుగమ్మాయి గొంగడి త్రిష అద్భుతంగా రాణించింది. ఇప్పటికే టోర్నీలో సెంచరీ బాదేసింది. ఫైనల్?లోనూ మూడు వికెట్లతో రాణించింది. అటు ఛేదనను కూడా దూకుడుగా ఆరంభించింది. ఈ మ్యాచ్?లో పరుగులు చేసింది. ఆల్‌రౌండ్ ప్రదర్శనతో భారత విజయంలో కీలక పాత్ర పోషించింది. భారత్ వరుసగా రెండోసారి ఛాంపియన్‌గా నిలిచింది. తెలుగు క్రికెటర్ గొంగడి త్రిష టోర్నీ ఆసాంతం బ్యాటింగ్, బౌలింగ్‌లో సత్తా చాటింది.

# స్పోర్ట్స్

## సంజూ శాంసన్‌కు తీవ్ర గాయం

**నెల రోజుల పాటు అతను ఆటకు దూరమయ్యే అవకాశాలు**



టీమిండియా స్టార్ వికెట్ కీపర్ సంజూ శాంసన్‌కు తీవ్ర గాయమైనట్లు తెలుస్తోంది. ఇంగ్లండ్‌తో ఆదివారం జరిగిన ఐదో టీ20లో సంజూ శాంసన్ ఇండెక్స్ ఫింగర్ విరిగినట్లు సమాచారం. జోఫ్రా ఆర్చర్ వేసిన బౌన్సర్ సంజూ గ్లోవ్స్‌కు బలంగా తాకడంతో చూపుడు వేలు విరిగినట్లు తెలుస్తోంది. గాయం తీవ్రత ఎక్కువగా ఉందని, నెల రోజుల పాటు అతను ఆటకు దూరమయ్యే అవకాశాలు ఉన్నట్లు జాతీయ మీడియా పేర్కొంది. ఈ గాయం కారణంగా అప్‌కమింగ్ రంజీ ట్రోఫీ క్వార్టర్ ఫైనల్‌కు సంజూ శాంసన్ దూరం కానున్నాడు. ఐపీఎల్ 2025 ఆరంభ మ్యాచ్‌లకు కూడా అతను దూరమయ్యే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం సంజూ శాంసన్.. తన స్వస్థలం తిరవనంతపురం వెళ్లాడు. త్వరలోనే బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీలో చేరి రిహాబిలిటేషన్ తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఎన్‌సీఏ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన తర్వాత సంజూ మళ్లీ ఆటను మొదలు పెట్టనున్నాడు. 'సంజూ శాంసన్ కుడి చేతి చూపుడు వేలు విరిగింది. ఈ గాయం నుంచి కోలుకోవడానికి అతనికి ఐదు నుంచి 6 వారాల సమయం పట్టనుంది. కాబట్టి అతను రంజీ ట్రోఫీ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ ఆడే అవకాశాలు లేవు. జమ్మూ కశ్మీర్, కేరళ మధ్య ఫిబ్రవరి 8-12 మధ్య పుణె వేదికగా జరగనుంది. ఐపీఎల్ ఆరంభ మ్యాచ్‌లకు కూడా అతను దూరమయ్యే ఛాన్స్ ఉంది.'అని ఓ బీసీసీఐ అధికారి మీడియాకు తెలిపాడు. ఇంగ్లండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌లో సంజూ శాంసన్ దారుణంగా విఫలమయ్యాడు. ఐదు మ్యాచ్‌ల్లోనూ పుల్ షాట్ ఆడబోయి వికెట్ పారేసుకున్నాడు. ఆఖరి టీ20లో గంటకు 150 కిలోమీటర్ల వేగంతో జోఫ్రా ఆర్చర్ వేసిన మూడో బంతినే సంజూ శాంసన్ గ్లోవ్స్‌కి బలంగా తాకింది. అయితే సంజూ శాంసన్ గాయంపై ఇప్పటి వరకు బీసీసీఐ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. సంజూ శాంసన్ సైతం స్పందించలేదు. రాజస్థాన్ రాయల్స్ సారథిగా వ్యవహరిస్తున్న సంజూ శాంసన్ దూరమవ్వడం ఆ జట్టుకు తీరని లోటే. మార్చి 21 నుంచి ఐపీఎల్ 2025 సీజన్ ప్రారంభమయ్యే అవకాశం ఉంది. అయితే ఆ సమయంలోపు అతను కోలుకుంటాడని సంజూ ఫ్యాన్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు




# ప్రళయ కాల రుద్రుడిగా ప్రభాస్..

## - 'కన్నప్ప' నుంచి ఫస్ట్ లుక్ రిలీజ్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కీలక పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం కన్నప్ప. మంచు కుటుంబం నుంచి వస్తున్న ఈ మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్‌లో మంచు విష్ణు కథానాయకుడిగా నటిస్తుండగా.. దాదాపు రూ.100 కోట్ల బడ్జెట్‌తో వస్తున్న ఈ సినిమాను కలెక్షన్ కింగ్ మంచు మోహన్ బాబు నిర్మిస్తున్నాడు. ఏప్రిల్ 25న వరల్డ్ వైడ్‌గా ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు మేకర్స్. ఈ సందర్భంగా మూవీ నుంచి సాలిడ్ అప్‌డేట్‌ని ప్రకటించింది. ఈ మూవీ నుంచి ప్రభాస్ ఫస్ట్ లుక్‌ని చిత్రబృందం విడుదల చేసింది. ఈ చిత్రంలో రుద్రుడిగా ప్రభాస్ నటించబోతున్నట్లు చిత్రబృందం తెలిపింది. ఈ సందర్భంగా ఫస్ట్ లుక్ విడుదల చేసింది. ప్రళయ కాల రుద్రుడు.. త్రికాల మార్గదర్శకుడు, శివాజ్ఞ పరిపాలకుడు అంటూ ప్రభాస్ పోస్టర్‌ని పంచుకుంది.హిస్టారికల్ కం మైథాలాజీ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్‌తో పాటు బాలీవుడ్, కోలీవుడ్ అగ్ర తారలు నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి మహాభారతం సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఈ మూవీ నుంచి మంచు మోహన్ బాబు, మంచు విష్ణులతో పాటు పలువురు అగ్ర కథానాయకుల ఫస్ట్ లుక్‌లను విడుదల చేయగా.. మంచి రెస్పాన్స్ అందుకుంది.

# తల్లయినా తగ్గని అందం..

ఇక ఈ మూవీ తర్వాత అత్తారింటికి దారేది సినిమాతో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సినిమాలో ఛాన్స్ కొట్టేసిన బ్లాక్ బస్టర్ హిట్ తన ఖాతాలో వేసుకుంది ఈ చిన్నది.ఈ మూవీతో ఈ అమ్మడు క్రేజ్ అమాంతం పెరిగిపోయింది. తర్వాత పాండవులు పాండవులు తుమ్మెద, రభస, హలో గురు ప్రేమ కోసమే వంటి చిత్రాల్లో నటించింది.ప్రణీత బెంగళూరుకు చెందిన వ్యాపారవేత్త నితిన్ రాజుని 2021లో వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. కాగా, వీరికి ఒక పాప, బాబు జన్మించాడు.దీంతో చాలా రోజులుగా సినిమాలకు దూరంగా ఉన్న ఈ ముద్దుగుమ్మ ప్రస్తుతం వరస ఫొటో షూట్స్‌తో నెటిజన్స్‌ను తెగ ఆకట్టుకుంటుంది.తాజాగా ఈ బ్యూటీ మేతి కలర్ లెహంగా ధరించి తన అందాలతో అభిమానులను ఫిదా చేస్తుంది. తల్లైనా తగ్గేదే లేదంటూ.. బుట్టబొమ్మలా ఈ బ్యూటీ మెరిసిపోతుంది అంటున్నారు ఫ్యాన్స్.






# నేను సినిమాల్లోకి రావడానికి కారణం ఆమె..

అందాల భామ నిధి అగర్వాల్ ప్రస్తుతం వరుస సినిమాలతో ఫుల్ బిజీగా ఉంది. బాలీవుడ్ నుంచి టాలీవుడ్ కు వచ్చిన ఈ చిన్నది ఇప్పుడు తెలుగులో క్రేజీ ఆఫర్స్ ఆ అందుకుంటుంది. యంగ్ హీరోలతో మొదలు పెట్టి ఇప్పుడు స్టార్ హీరోలతో సినిమాలు చేసే రేంజ్ కు ఎదిగింది ఈ వయ్యారి భామ. నాగ చైతన్య నటించిన సవ్యసాచి సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది.తొలి సినిమా ఫ్లాప్ అయినా కూడా ఈ అమ్మడు మంచి మార్కులు కొట్టేసింది. ఆతర్వాత అక్కినేని హీరో అఖిల్ సరసన సినిమా చేసింది. అఖిల్ నటించిన మిస్టర్ మజ్ను సినిమాలో నటించింది. ఈ సినిమా కూడా ఆశించిన స్థాయిలో సక్సెస్ అవ్వలేదు. వరుస ఫ్లాప్స్ పలకరిస్తున్న సమయంలోనే పూరి సినిమాలో ఛాన్స్ అందుకుంది.పూరిజగన్నాథ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఇస్మార్ట్ శంకర్ సినిమాలో ఛాన్స్ అందుకుంది. ఈ సినిమా లో నటనతో పాటు అందంతోనూ ఆకట్టుకుంది ఈ వయ్యారి. ఓ రేంజ్ లో అందాలు ఆరబోస్తూ అభిమానులను కవ్వించింది. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమా తర్వాత క్రేజీ ఆఫర్స్ అందుకుంది. ఇక ఇప్పుడు ప్రభాస్ రాజా సాబ్, పవన్ కళ్యాణ్ హరిహరవీరమల్లు సినిమాలో నటిస్తుంది. ఈ రెండు సినిమాల షూటింగ్స్ శరవేగంగా జరుగుతున్నాయి ఈ రెండు సినిమాల షూటింగ్స్ లో బిజీగా గడుపుతున్న ఈ అమ్మడు తాజాగా చేసిన కామెంట్స్ నెట్టింట వైరల్ బీగా మారాయి. నిధి అగర్వాల్ అంత ఈజీగా హీరోయిన్ అవ్వలేదు. ఎన్నో కష్టాలు భరించింది ఈ అమ్మడు. మొదటి సినిమా సమయంలో దాదాపు రెండేళ్లు సినిమా ఆఫీసుల చుట్టూ తిరిగిందట. తన కష్టాల గురించి ఓ ఇంటర్వ్యూలో నిధి అగర్వాల్ మాట్లాడుతూ.. బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె చూసి తాను కూడా సినిమాల్లోకి రావాలనుకున్నా.. ఆమెను ఇన్స్పిరేషన్‌గాతీసుకున్నా.. మొదట్లో ఇంట్లో ఒప్పుకోలేదు. ఆతర్వాత నన్ను ఎంకరేజ్ చేశారు. దాదాపు రెండేళ్ల పాటు ఆఫీసుల చుట్టూ తిరిగాను. ఆఫీసుల చుట్టూ తిప్పించుకొని ఆతర్వాత అవకాశం లేదు అంటూ పంపించేశారు. మైఖేల్ మున్నా సినిమా ఆడిషన్‌కి వెళ్తే దాదాపు 300 మందిలో అదృష్టం బాగుండి నేను సెలక్ట్ అయ్యాను. ఆ సినిమా చూసి నాకు నాగ చైతన్య 'సవ్యసాచి'లో చాన్స్ వచ్చింది అని చెప్పుకొచ్చింది నిధి అగర్వాల్.

# వెంకీ మామ రికార్డు..

## రూ.300 కోట్ల క్లబ్‌లో సంక్రాంతికి వస్తున్నాం.!

విక్టరీ వెంకటేష కథానాయకుడిగా వచ్చిన రీసెంట్ బ్లాక్ బస్టర్ సంక్రాంతికి వస్తున్నాం . మీనాక్షి చౌదరి , ఐశ్వర్య రాజేష్ హీరోయిన్స్లుగా నటించిన ఈ సినిమాకు అనిల్ రావిపూడి దర్శకత్వం వహించగా.. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు ఈ సినిమాను నిర్మించాడు. జనవరి 14న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా వచ్చి బ్లాక్ బస్టర్ అందుకోవడమే కాకుండా.. రూ.300 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. ఈ విషయాన్ని చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. అంతేగాకుండా తెలుగులో ఈ రికార్డు సాధించిన తొలి చిత్రంగా రికార్డు నమోదు చేసింది. మరోవైపు టాలీవుడ్ నుంచి సీనియర్ నటులలో రూ.300 కోట్ల క్లబ్‌లో ఎంటర్ అయిన నటుడిగా వెంకీ మామ రికార్డు సృష్టించాడు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. అంతర్జాతీయ స్థాయిలో టాప్ కంపెనీ సీఈఓ సత్య ఆకెళ్ల (అవసరాల శ్రీనివాస్)భారత్ పర్యటనకు వస్తారు. ఈ నేపథ్యంలో తమ రాష్ట్రానికి పెట్టుబడుల కోసం ఆయనను ముఖ్యమంత్రి (నరేశ్) తెలంగాణకు ఆహ్వానిస్తారు. పార్టీ ప్రెసిడెంట్ (వీటీవీ గణేశ్) స్పెషల్ పార్టీ అని సత్య ఆకెళ్లను తన ఫాంహౌస్‌ను తీసుకెళ్లడంతో కొందరు దుండగులు సత్య ఆకెళ్లను కిడ్నాప్ చేసి.. జైల్లో ఉన్న తమ అన్న పప్పా పాండేను విడుదల చేయాలని డిమాండ్ చేస్తారు. ఇక సత్య కిడ్నాప్ అంశం బయటకు వస్తే రాష్ట్ర పరువు పోతుందని భావించిన సీఎం మాజీ పోలీసాఫీసర్ ఐడీ రాజు (వెంకటేశ్)ని తేవాలనుకుంటాడు. అయితే నిజాయితీ గల ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్ అయిన వైడీ రాజు రాజమండ్రిలో తన భార్య (ఐశ్వర్యరాజేశ్) పిల్లలతో హాయిగా గడుపుతుంటాడు. దీంతో రాజును తీసుకొచ్చేందుకు సత్యకు సెక్యూరిటీ ఇచ్చిన అతని మాజీ ప్రేయసి (మీనాక్షి చౌదరి) వెళ్తుంది. ఇంతకీ రెస్క్యూ ఆపరేషన్ చేసేందుకు వైడీ రాజు ఒప్పుకున్నాడా..? మీనాక్షి, రాజు విడిపోయేందుకు కారణాలేంటి.. ప్రేయసి వచ్చాక రాజు భార్య ఎలా మారింది.. సత్య ఆకెళ్లను కిడ్నాప్ నుంచి రాజు




Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**